

2వ పేజీలో...

## విధి నిర్వహణలో ఉద్యోగ విరమణ సహజం

**పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 16, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు..
# వేగంగా అడుగులు

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వద్దిరాజ్ రవిచంద్రకు కీలక బాధ్యతలు**

**విస్తృత స్థాయిలో ప్రచార హోరు**

**సభకు 50 వేల మంది తరలింపునకు ప్రణాళిక**

బిఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభను విజయవంతం చేసే బాధ్యతను ఆపార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన భుజస్కంధాలపై పార్టీ హైకమాండ్ మోపింది. హన్మకొండ జిల్లా ఎల్కాతుర్తి లో ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 50 వేల మందికి పైగా బహిరంగ సభకు తరలించేంచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అధికారం దూరమై 14 నెలల గడిచినేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీతిరిగి తన ఉనికిని చాటుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది.సభకు పార్టీ శ్రేణులను సమీకరించే ప్రక్రియలో ఎంపీ రవిచంద్ర కీలకమైన బాధ్యతను పోషిస్తున్నారు. వారం రోజులుగా ఉమ్మడి జిల్లాలోని భద్రాచలం, కొత్తగూడెం, సత్తుపల్లి, మధిర, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాలలో రవిచంద్ర విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ శ్రేణులకు దిశదశను నిర్దేస్తున్నారు.పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలను అనుసరిస్తూ,ఆయా ప్రాంతాలలో కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలను సభకు తరలించేందుకు రవిచంద్ర నిమగ్నమై ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయానికి లోనైనా ఆపార్టీ రజతోత్సవ సభ ద్వారా తిరిగి పూర్వ వైభవాన్ని చాటుకునేందుకు మల్లగుల్లాలు పడుతోంది. ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానానికి మాత్రమే ఆపార్టీ గెలుపొందగా, మిగతా తొమ్మిది చోట్ల ఓటమిని చవిచూసింది. తదనంతరం ఆపార్టీ తరపున గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంట్రావ్ బిఆర్ఎస్ ను వీడటంతో కోలుకోలేని దెబ్బ తిన్నది. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయాన్ని పొందింది. అపార్టీకి చెందిన నియోజకవర్గాల్లో ఉండే కీలక నేతలు, ప్రజాప్రతినిధులు వరుసబెట్టి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. మరికొందరు నేతలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పదేళ్ల అధికారంలో

2 లో..






## నర్సింగ్‌ను వృత్తిలా కాకుండా సేవలా బాధ్యతతో నిర్వహించాలి

**జిల్లా వైద్యశాఖ అధికారి డా.ఎల్.భాస్కర్**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో మంగళవారం థ్యాంక్స్ గివింగ్ అండ్ ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా ఎల్. భాస్కర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ... నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని పేర్కొన్నారు. క్యాంపస్ సెలక్షన్‌లకు 45 మంది విద్యార్థులు ఎంపికవ్వడం హర్షణీయమన్నారు.

16వ పేజీలో...



## ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులకు అందేలా పకడ్బందీ కార్యాచరణ

**ఇంఛార్జ్ కలెక్టర్ శ్రీజ**

**రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి**

**వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి**

9వ పేజీలో...

## సింగరేణిలో దొంగతనాలు జరగకుండా.. గట్టి నిఘా ఏర్పాటు చేయాలి

**జీఎం సెక్యూరిటీ చందా లక్ష్మీనారాయణ**

కొత్తగూడెం, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:

సింగరేణి జీఎం సెక్యూరిటీ చందా లక్ష్మీనారాయణ అన్నీ ఏరియాల సెక్యూరిటీ అధికారులతో యస్ పిసి పరిపాలన పరమైన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. దొంగతనాల నివారణ, ఎండాకాలంలో సెక్యూరిటీ సిబ్బందికి కావలసిన సదుపాయాలు, ఏరియాలలో స్క్రాప్ తీసివేత, మ్యాన్ పవర్, కోల్డ్ ట్రాన్స్‌పోర్ట్ ట్రక్స్

16వ పేజీలో...



## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేగంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి..)

ఉండి, పదవులు పొంది ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరిన నేతలు సైతం పార్టీని వీడారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఆపార్టీ "నావను" నడిపే నాధుడే కరువయ్యారు. కింది స్థాయి కార్యకర్తల్లో పార్టీ ఎడల అభిమానం ఉన్నప్పటికీ నాయకత్వ లోపంతో జిల్లాలో బిఆర్ఎస్ చతికిలా పడిపోయింది. పోలీస్ స్టేషన్ లు, ఎండిఓ, ఎమ్మార్వో కార్యాలయాల నుంచి కలెక్టరేట్ ల వరకు అధికార పలుకుబడులు ఉపయోగించి పార్టీని అడ్డుపెట్టుకుని కొందరూ ఆర్థికంగా లబ్ది పొందారు. ఇలా లబ్ది పొందిన నేతలు సైతం తమ అక్రమాలు ఎక్కడా బయట పడతాయనే భయంతో మొఖం చాటేసుకుని తిరుగుతున్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలతో నియంతృత్వంతో బిఆర్ఎస్ పార్టీ శాసన సభ సభ్యుల ఎడల అనుచితంగా వ్యవహరిస్తోందని కనీసం "హౌస్" లో మాట్లాడనివ్వకుండా చేస్తోందంటూ ఆరోపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమా లు చేయాలని స్వయంగా కేసీఆర్ పిలుపునిచ్చి నప్పటికి ఉమ్మడి జిల్లాలో ఒకటి, రెండూ చోట్ల మినహా నిరసన కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం నేలకొండపల్లి, ఇల్లందు పట్నంలోనే మొక్కుబడి కార్యక్రమాలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీకితాజా, మాజీలు ఉండి కూడా జిల్లాలో కార్యకర్తల్లో ఆత్మస్థైర్యాన్ని నింపలేక పోతున్నారు. దీంతో కేసీఆర్ ఉమ్మడి జిల్లా నుంచి 50 వేల మంది కార్యకర్తలను తరలించాలని ఆదేశాలు ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే లు, ఉమ్మడి జిల్లాలోని కీలక నేతలతో కలిసి నూతనోత్తేజాన్ని నింపేందుకు నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ పై విమర్శలు గుప్పిస్తూ...గులాబీ శ్రేణుల్లో జోష్ పెంచుతున్నారు. కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిఏడాదిన్నర కావొస్తున్నప్పటికిఎన్నికల్లో ఇచ్చిన ఆరు వాగ్దానాలు ఏఒక్కటి అమలు చేయలేదని అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తూ గులాబీ శ్రేణుల్లో జోష్ నింపే పనిలో ఉన్నారు. ఎప్పటికప్పుడూ కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ, రజతోత్సవ మహోత్సవానికి తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి కార్యకర్తలను బస్సులు, కారులు ద్వారా తరలిపోయేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. కష్టకాలంలో అండదండలు....ఒక పక్క బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి 14 నెలలు పూర్తవుతున్న వేళ కార్యకర్తల్లో నిరాశకు తావు లేకుండా ఉండేలా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కృషి చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పదేండ్ల పాటు ఒక వెలుగువెలిగిన బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో అనూహ్యంగా అదికారానికి దూరమై ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వచ్చింది. ఇదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజ్యసభ సభ్యులుగా ఉన్న వద్దిరాజు రవిచంద్ర తనకు కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని సధ్వినియోగం చేసుకుంటూ, ఒక పక్క పార్లమెంటులోనూ, మరో పక్క రాష్ట్ర, జిల్లా రాజకీయాల్లోనూ చురుకుగా పనిచేస్తూ ముందడుగు వేస్తున్నారు.



## నూతన రెవెన్యూ చట్టం భూ భారతి పై ప్రజలకు అవగాహన సదస్సులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు, ములుగు జిల్లాలోనిరెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ అధికార బృందాలు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. 17వ తేదీ నుంచి రెవిన్యూ బృందాలు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై రెవిన్యూ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌ను కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం నేతలతో కలిశారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి, స్థానిక సమస్యలు, సామాజిక న్యాయం తదితర అంశాలపై చర్చింనట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల బలోపేతం కోసం అధికంగా నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో ఎమ్మెల్యే వెంట బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌లు ఉన్నారు.

# ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

ఖమ్మం విద్యా విభాగం 15, ప్రభాతవార్త:

గిరిజన బాలబాలికలు జీవితంలో అత్యున్నత స్థానంలో నిలవడానికి మనసులో అనుకున్న గోల్ సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు రూ పొందించుకొని తా ను సాధించి జీవితం లో స్థిరపడ డానికే ప్రేరణ కెరిర్ గైడెన్స్ ద్వారా అవగాహన పెంపొం దించుకోవడానికి ప్రతి పాఠశాలలో నిర్వహించడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంచుకొని జీవితంలో స్థిరపడే విధంగా ఇప్పటి నుండే మనసులో ఒక గోల్ ఏర్పాటు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని ఏహెచ్ఎస్ బాలికలు, మధిర లోని ఎస్ టి జి హెచ్ బాలికలు, పి ఎం హెచ్ అర్బన్, రూరల్ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలే కాక 8వ, 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి అయిపోయిన తర్వాత భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో,



ఇప్పటి నుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం పిల్లలందరూ తెలుసుకునే విధంగా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, చాలా వరకు పిల్లలు అర్థం చేసుకొని ఉంటారని ఇప్పటినుండే తప్పనిసరిగా విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు విద్యార్థిని విద్యార్థులు అవగాహన చేసుకుని భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారో విద్యార్థినీ విద్యార్థుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. ప్రతిరోజు నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నది లేనిది తెలుసుకొని మధిర ఎస్టిజిహెచ్ బాలికల పాఠశాలలో భోజనం చవిచూశారు. వేసవి సెలవులు ఇవ్వగానే విద్యార్థినీ విద్యార్థులు వారి ఇండ్లకు వెళ్లిపోతారని, సంబంధిత హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే ఈ వేసవి సెలవుల్లో చేయించుకోవాలని, పిల్లలు వేసవి సెలవులు కాగానే వారి పాఠశాలలకు చేరుకునే సమయంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయలక్ష్మి, ఏ టి డి ఓ సత్యవతి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు అందించిన ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే చలువ కళ్లద్దాలు అందించారు. ఎండ తీవ్రతను ఎక్కువగా ఉండటంతో సిబ్బందికి కంటికి చల్లధనన్నీ ఇచ్చే కంటి అద్దాలను ఎస్పీ ప్రత్యేక చొరవతో తెప్పించి, సిబ్బందికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అతినీల లోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున, కంటి అద్దాలను సిబ్బంది అందజేశామని, సిబ్బంది తప్పకదరించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలువ కళ్ళద్దాల వలన దుమ్ము, ధూళితో కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని అన్నారు. అలాగే సిబ్బంది ఎప్పటికప్పుడు తగినంత మంచినీరును తాగాలని, ట్రాఫిక్ సిబ్బంది, అధికారులు, ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి అవసరాలు అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో భూపాలపల్లి, డిఎస్పీ ఎ.సంపత్ రావు, భూపాలపల్లి సిఐ డి.నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉద్యోగ విరమణ సహజం

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 15 ప్రభాతవార్త

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి విధి నిర్వహణలో పదవి విరమణ పొందడం సహజమని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు, మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన సత్తుపల్లి యూనిట్ హోంగార్డు ఆఫీసర్ మిట్టపల్లి వాణిని ఈ సందర్భంగా పూల మాలలు, శాలవులతో సన్మానించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ విభాగాల్లో బాధ్యతాయుత విధులు నిర్వహించి పోలీసు శాఖకు ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు, పోలీస్ అధికారుల మన్నాళ్ళతోపాటు తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులు కూడా పురస్కారం అందుకున్నారు,



పదవి విరమణ పొందిన ఇకపై మీరందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కమిషనర్ ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హోంగార్డ్స్ యూనిట్ ఆఫీసర్స్ ఆర్ ఐ ఎం సురేష్ ,హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, జిల్లా హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా శీను, జాతి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నీరజ ,రమేష్ రవి ,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి స్క్రాబ్ కొన్నా, అమ్మినా చర్యలు తప్పవు

**- పాత ఇనుప దుకాణాలను తనిఖీ చేసిన ఎస్అండ్‌పీసీ అధికారులు**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థకు చెందిన స్క్రాబ్‌ను ఎవరైనా అమ్మినా, కొనుగోలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్అండ్‌పీసీ అధికారులు హెచ్చరించారు. యస్అండ్‌పిసి విభాగము జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం కార్పొరేట్ జూనియర్ ఇన్ స్పెక్టర్ నారాయణరెడ్డి, జనరల్ షిఫ్ట్ జమేదార్‌లు జి. భాస్కర్ రెడ్డి, కె. శివకుమార్, యన్. ఉదయ్ భాస్కర్ రావు, ఇంటెలిజెన్స్ బృందంతో కలిసి లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో ఉన్న జై శ్రీరామ్ ఐరన్ షాప్, జై శ్రీ ఐరన్ షాప్, శ్రీ కనక లక్ష్మి ఐరన్ షాప్ లను తనిఖీ చేశారు. సింగరేణి సంస్థకు చెందిన స్క్రాప్ ఏదీ లేదని నిర్ధారించుకోవడం జరిగింది.



సింగరేణి సంస్థకు చెందిన స్క్రాప్ కొనడం, అమ్మడం నేరమని దానికి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.





## చెట్టుకు ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్తః**



నేలకొండపల్లి లోని బౌద్దస్థూపం సమీపం లోగల ఓ ప్రయివేట్ వెంచర్ లోని చెట్టుకు నల్గొండ యశ్వంత్ (19) అనే విద్యార్థి మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి యశ్వంత్ నాచేపల్లి గ్రామంకు చెందిన యువకుడుగా భావిస్తున్నారు. స్థానిక ప్రయివేట్ కాలేజీలో ఇంటర్మీడియేట్ చదవుకున్న యశ్వంత్ ఇటీవల ఇంటర్ పరీక్షలు రాసాడు. విద్యార్థి యశ్వంత్ ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్. ఐ. డి. రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా చెల్లించారు. మరియు లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి. రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా నలుగురు వ్యక్తులను బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగినట్టు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నలుగురికి జరిమానా విధించారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్టు

**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 15:**



నిషేధిత గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ అదుపులో తీసుకున్నారు. ఎస్ఐ రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం ఉప్పాక బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక పాసింజర్ ఆటోని తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు నుంచి 1కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ఇరువురిని విచారించగా తోగ్గుడెం గ్రామానికి చెందిన లోకేష్, ఆదిత్యగా తేలింది అన్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుకున్నట్లుగా ఎస్ఐ తెలిపారు.

## క్రాప్ ఇన్సూరెన్స్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్**

**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** క్రాప్ ఇన్సూరెన్స్ చేసి పంట నష్ట పోయిన రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు. ములుగు జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్నటు వంటి వడగళ్ల వాన వల్ల పంట నష్టపోయినటువంటి రైతు సోదరులు పంట రుణం తీసుకున్న ప్పుడు కానీ లేదా తరువాత కానీ క్రాప్ ఇన్సూరెన్స్ చేసినట్లయితే వారు వెంటనే సంబంధిత బ్యాంకులో కానీ లేదా మీరు ఇన్సూరెన్స్ చేసినటువంటి కంపెనీ వారికి తెలియ జేసినట్లయితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు తమ పంట పొలాలను పరిశీలించి నష్టపోయినటువంటి రైతు సోదరులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి నష్టపరిహారంతో పాటుగా ఇన్సూరెన్స్ కూడా వచ్చే అవకాశం ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లాలోని రైతు సోదరులు గమనించి సదరు ఇన్సూరెన్స్ కంపెనీ లను సంప్రదించవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నాకు న్యాయం చేయండి సారూ...

**- నా భర్త నుంచి నాకు ప్రాణహాని ఉంది**

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:**



నాకు, నా పిల్లలకు న్యాయం చేయండి... నా భర్త నుంచి నాకు ప్రాణహాని ఉందని ఓ మహిళ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... సుజాతనగర్ మండలం సర్వారం పంచాయతీ నందాతండాకు చెందిన కొర్ర నీరజ అనే మహిళ తన భర్త పోలీస్ శాఖలో పనిచేస్తున్నాడని, తనకు గొడవలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో మరొక మహిళతో కలిసి కావాలని తనపై తన భర్త ఈ నెల 11వ తేదీన అక్రమ కేసు పెట్టించారని ఆరోపించారు. తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలని మండుటెండను సైతం లెక్కచేయకుండా భీష్మించుకొని కూర్చున్నారు. తనకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను కోరారు.

## మట్టితోల కాలకపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి...

**- దాడిలో టిప్పర్ స్వాధీనం కేసు నమోదు...**



**సత్తుపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలంలోని రేజర్ల కొమ్మేపల్లి గంగారం తదితర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తోలకాలపై ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం మెరుపు దాడి చేశారు. అక్రమంగా అనుమతులు లేకుండా గుట్టలను సైతం మింగేస్తూ ఇ ష్టా ను సారంగా జెసిబి లు సహాయంతో రాత్రి పగలు తేడా లేకుండా టీ ప్పర్లో ట్రాక్టర్లో సహాయంతో గ్రామాల్లో విచ్చల విడిగా ఈ మట్టి తోలకాలు జరుగుతున్నాయి. ఇష్టానుసారంగా జెసిబి లతో తవ్వి భూతల్లిని కంటతడు పెట్టిస్తూ ఈ అక్రమ మట్టితోలకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ముప్పు ఏర్పడుతుందని పర్యావరణ ప్రేమికులు పలువురు ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం మెరుపు దాడి చేసి సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో మట్టితో వస్తున్న టిప్పర్ను పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు చేశారు. మట్టి అక్రమ తోలకాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించటంతో మట్టి విక్రయ దారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. టాస్క్ ఫోర్స్ బృందం రెండు మూడు రోజులపాటు ఈ ప్రాంతంలోనే ఉండి ఈ అక్రమ మట్టితో లకాలకు అడ్డుకట్ట వేసే పనిలో నిమగ్నమై ఉన్నట్టు తెలిసింది.

## స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయించండి

సారపాక ,ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



సారపాక పరిధిలోని నేషనల్ హైవే 30 రోడ్డు కు ఇరువైపులా ఉన్న వివిధ కాలనీవాసులు రోడ్డుపై వాహనాల అతివేగంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ కాలనీ లకు ఆనుకుని ఉన్న నేషనల్ హైవే రోడ్డు ఎక్కే ముందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సభ్యత్వం పేరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఐటీసీ యాజమాన్యానికి వినతిపత్రం అందించారు. నేషనల్ హైవేకి ఇరువైపులా ఉన్న శ్రీరాంపురం గాంధీనగర్ దుర్గమ్మ గుడి బసప్ప క్యాంప్ , సంత రోడ్డు గ్రామపంచాయతీ రోడ్డు నుంచి నేషనల్ హైవే రోడ్డుకి ఎక్కేముందు స్పీడ్ బ్రేకర్ వేయించాలని యాజమాన్యాన్ని కోరారు. అలాగే గ్రామ పంచాయతీ ఈవో మహేష్ ను కోరారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయనతోపాటు రాజా, నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎస్బిఐ బీమా చెక్కు అందజేత

బూర్గంపహాడ్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



పెద్దరాయిగూడెంకు చెందిన నడిపింటి సరిత గత ఏడాది అక్టోబర్ 3న సారపాక బస్టాండ్ సెంటర్లో జరిగిన బస్సు ప్రమాదంలో మృతిచెందింది. అయితే సరిత బూర్గంపహాడ్లో ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ రూ.1000 కట్టి ఉండటంతో బ్యాంకు మేనేజరు కుటుంబసభ్యులు కలిసి విషయం చెప్పడంతో క్లైమ్ చేశారు. మంగళవారం మంజూరైన రూ.20లక్షల బీమా చెక్కును బ్యాంకు మేనేజర్ ప్రద్యుమ్న, ఫీల్డ్ ఆఫీసర్ మురళీధరరావు, బ్యాంకు సిబ్బంది కలిసి సరిత భర్త మనోజ్కుమార్కు అందజేశారు.

## డీఎస్సీ 2018 ఉపాధ్యాయులకు రెన్యుమరేషన్ చెల్లించాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుటారి రాజు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ఫిబ్రవరి 2025 నెలలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమింపబడిన డీఎస్సీ 2008 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మోడ్లో ట్రెజరీ సైట్ లో ఉపాధ్యాయుడి పేరు, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ తో అనుసంధానం చేసి డ్రాయింగ్ ఆఫీసర్లు వారికి రెన్యుమరేషన్ చెల్లింపబడునట్లు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుటారి రాజు సంబంధిత డ్రాయింగ్ అధికారులకు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు మాట్లాడుతూ... టీపీటీఎఫ్ ప్రాతినిధ్యం వలన రాష్ట్ర విద్యాశాఖ, ట్రెజరీ అధికారులు కాంట్రాక్టు ఉపాధ్యాయుల రెన్యుమరేషన్ చెల్లింపును ట్రెజరీ సైట్ లో ఎనేబుల్ చేయడం జరిగిందని, ట్రెజరీ ఫార్మ్ 58 లో బిల్ చేయాలని తెలిపారు. ప్రస్తుత పాలకులు ఎన్నికల సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలుపరచకపోవడం, సమస్యల పరిష్కారమునకు ఉద్దేశించబడిన మంత్రివర్గ ఉప సంఘం తన విధులను విస్మరించడం, గత ప్రభుత్వం విధానాలను విమర్శిస్తూ కాలయాపన చేయడం లాంటి చర్యల మూలంగా రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ప్రకటించుకున్న పోరాట కార్యక్రమాలను విజయవంతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రభుత్వంలో భాగంగా ఉన్న ఉద్యోగులను ఆర్థికంగా కృంగదీస్తున్నారని, భవిష్యత్తు అవసరాలకోరకు తాము పొదుపు చేసుకొని దాచుకున్న సొమ్మును కూడా సకాలంలో చెల్లించకపోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యలపై కూడా కార్యచరణ రూపొందించుకొని పోరాటాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్ కెప్పల మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పోలెబోయిన గంగరాజు, సనప కృష్ణబాబు, వాంకుడోత్ సరియా, బూరుగు హనుమంతు లు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు భద్రాద్రి పట్టణం నుండి అధిక సంఖ్యలో కదలాలి

### -పట్టణంలో ప్రతి వార్డులో 27న గులాబీ జెండా ఎత్తాలి

### -మండల పార్టీ అనుబంధ రంగాల సమావేశంలో రావులపల్లి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభ వరంగల్లో జరుగుతుందని పట్టణం నుండి వరంగల్కు అధిక సంఖ్యలో శ్రేణులు కదలి రావాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు... మంగళవారం అంబేద్కర్ సెంటర్లో మండల పార్టీ అనుబంధ రంగాల కమిటీల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ 27వ తేదీన భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో కార్యకర్తలు గులాబీ జెండా ఎత్తి వరంగల్ కు బయలుదేరారని, తెలంగాణ తెచ్చిన పార్టీ తెలంగాణ అభివృద్ధి చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ ... చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో వరంగల్ సభ జరగబోతుందని.. గులాబీ కార్యకర్తలకు ఇది ఒక పండుగ వాతావరణంలో తెలంగాణ ప్రజల సొంత పార్టీ సభకు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, మండల పార్టీ నాయకులు కాపుల సూరిబాబు,మోరాల డానియల్ ప్రదీప్, గుంజ ఏడుకొండలు,అయినాల రామకృష్ణ,బద్ది బాబి, మోహన్ రావు, రావూరి రవి కిరణ్,జక్కం గోపి, ఇమంది నాగేశ్వరరావు, పసుపులేటి రమేష్, మహిళా నాయకులు పూజల లక్ష్మి, ఏలూరి ప్రియాంక, తెల్లం రాణి, సలోమి తదితరులు ఉన్నారు.

## ఏజెన్సీలో వసుధ సేవలు అభినందనీయం

### ఏఎస్పీ విక్రాంత్కుమార్సింగ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. భద్రాచలంలో క్యాన్సర్, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఇరువురు రోగులకు ఆర్థిక సహాయాన్ని ఏఎస్పీ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద వర్గాలకు విద్యా వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు వారి బృందం అందిస్తున్న సేవలు ముదావహం అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే రీతిలో సేవలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్రమంలో క్యాన్సర్ తో బాధపడుతున్న ఎస్.కె జహార్బీ , కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వీరయ్య లు తమకు వైద్య చికిత్స నిర్వహించేందుకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజును అభ్యర్థించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వసుధ చైర్మన్ ఒక్కొక్కరికి రూ.పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేయాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. ఈ నేపథ్యంలో వారికి ఆర్థిక సహాయాన్ని ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అందజేశారు. కాగా తమకు వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన వసుధ ఫౌండేషన్కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవ పథకం

### -పిలకా వెంకటరమణారెడ్డి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకము పేదల ఆత్మగౌరవ పథకమని భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టిందని ఇందులో భాగంగా పేద ప్రజలు కడుపు నింపాలని సన్నబియ్యం పథకము ప్రవేశపెట్టిందని దీంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గతంలో లావు ఇవ్వడం వల్ల దళారులు అక్రమ మార్గాల్లో అమ్ముకునేవారని అన్నారు. సన్నబియ్యం పంపిణీ వల్ల అక్రమ దందాలకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని పేర్కొన్నారు. 16 నెలల కాలంలో అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.




## ఘనంగా రుద్ర హోమం, దుర్గాహోమం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నూతన ధ్వజస్థంభం పునఃప్రతిష్ఠ, పోతురాజు ప్రతిష్ఠ 16 రోజు ప్రతిష్ఠగావించి మంగళవారం ఆలయప్రాగణంలో రుద్ర హోమం, దుర్గా హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అమ్మవారికి, పోతురాజు లకు పంచామృతాభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ అర్చకులు వెల్ది శివసాయి కుమార్ శర్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. ధ్వజస్థంభం ప్రతిష్ఠ సందర్భంగా అనేక ప్రత్యేక పూజలు చేపట్టామని బుధవారం నుండి భక్తులు పోతురాజుకు మేకలు బలిఇచ్చి నైవేద్యం సమర్పిస్తారని అన్నారు. వెల్దిమోహన్ శర్మ పర్యవేక్షణలో హైదరాబాద్ వాస్తవ్యులు పుసుపాటి శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజలు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ హోమంలో భూక్య రమేష్ సరస్వతి దంపతులు, భూక్య లక్ష్మణ్ సక్కుబాయి దంపతులు, సిలివేరు శ్రీను నాగేంద్ర, సిలివేరు ఆంజనే యులు



బాలత్రివేణి దంపతులు, వారా రామారావు సుజాత దంపతులు, కొత్తపల్లి సుబ్బరాజు లక్ష్మి దంపతులు, దౌపాటి వెంకటేశ్వర్లు జ్యోతి దంపతులు, గంట శ్రీనివాస్ రమణమ్మ దంపతులు, పాలెంరమేష్ నాగమణి దంపతులు, ఆకుల ప్రేమ్ అనూష దంపతులతో పాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం రామారావు పేట పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు కారం గోపాల్, కారం కామయ్యలకు చెందిన ఇల్లులు ఇటీవల సంభవించిన వర్షం బీభత్సానికి పైకప్పు రేకులు పూర్తిగా నేలమట్టం అయ్యి ఆస్తి నష్టం జరిగిన విషయం విధితమే. ఈ సందర్భంగా మండలం కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు బాధితులను పరామర్శించి, తక్షణ సహాయం కింద రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ పీవీ చారిటబుల్ ట్రస్ట్ (విజయవాడ ) వారి సహకారంతో అందజేశారు. అకాల వర్షం, గాలి దుమ్ములు వర్షాలు వచ్చే సమయాలు కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నటరాజస్వామి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్, ఉపాధ్యక్షులు బుర్రి లావణ్య, డింగి సందీప్ రెడ్డి, వర్సా గౌరయ్య , ఆళ్ల వెంకటకృష్ణ, వర్సా ప్రసాద్,మారెళ్ళ నవీన్ ,కారం వీరస్వామి, కారం వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులపై దాడికు పాల్పడిన వారిపై కేసు నమోదు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు నందు గల గురుకుల కళాశాల,పాఠశాల (బాలికలు)కు వెళ్ళే దారిగా డ్రైనేజీలోని మరుగునీరు నిలిచిపోయి నిల్వ ఉండడంతో ఐటిడిఏ పీవో ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్మికులతో డ్రైనేజీను శుభ్రం చేసేందుకు జేసీబీతో వెళ్ళి అక్కడే ఉన్న ఓ హోటల్ వద్ద డ్రైనేజీ బ్లాక్ అయ్యిందని గుర్తించి శుభ్రం చేసే తరుణంలో సదరు హోటల్కు చెందిన వ్యక్తులు పంచాయతీ కార్మికులపై దాడికి పాల్పడ్డారు. దీంతో పంచాయతీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై జీ.స్వప్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# న్యాయవాదుల చట్టం సవరణకు వ్యతిరేకంగా ఐలూ విస్తృత ప్రచారం

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 15 – ప్రభాతవార్త:**

అడ్వకేట్స్ యాక్ట్ కు సవరణ చేయటం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న ప్రతిపాదిత బిల్లును వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవదుల్లో విస్తృత ప్రచారం చేపట్టింది. ప్రతిపాదిత సవరణలతో బార్ కౌన్సిల్ స్వతంత్ర ప్రతిపత్తి ప్రశ్నార్ధకం అవుతుందని, న్యాయవాద వృత్తి మనుగడకు ప్రమాదకరంగా పరుణమిస్తుందని, ప్రస్తుత చట్టాన్నే కొనసాగించాలని, విదేశీ లాయర్లను అనుమతించొద్దని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు డిమాండ్ చేశారు. ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ముసాయిదా బిల్లు ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలతో కూడిన ఎనిమిది పేజీల వివరణాత్మక కరపత్రాన్ని ఏ.ఐ.ఎల్.యు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి విడుదల చేసారు. జిల్లా వ్యాపితంగా న్యాయవాదులకు మంగళవారం నాడు కరపత్రాన్ని పంపిణీ చేశారు. కరపత్రంలో కొత్త ముసాయిదా బిల్లులోని లోపాలు, కేంద్ర ప్రభుత్వ ఏకపక్షవైఖరిని వివరించారు. ముసాయిదా బిల్లులో న్యాయవాదుల రక్షణ, సంక్షేమ చర్యలపై ఏమీ లేకపోగా, వృత్తిని ప్రమాదంలో పడేసే ప్రతిపాదనలు ఉన్నాయని తప్పుబట్టారు. ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం సవరించాలని చూస్తే, దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కొత్త బిల్లుపై ఇప్పటికే ఐలు పరిశీలనలు, ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. కేవలం న్యాయవిద్య చదువుకున్న వారు మాత్రమే న్యాయవాద వృత్తిలోకి అనుమతించాలని, న్యాయవాదులు మాత్రమే బార్ కౌన్సిళ్లకు ప్రాతినిధ్యం వహించాలని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు అభిప్రాయపడ్డారు. బార్ కౌన్సిల్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలనుకోవడం



కేంద్ర ప్రభుత్వ భ్రమ మాత్రమేనని వ్యాఖ్యానించారు. కొత్త సవరణ చట్టం ప్రతిపాదనల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ న్యాయ వాదులకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలేవీ లేవని గుర్తు చేశారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతించరాదనీ, వారిపై నియంత్రణ చేయడం సాధ్యం కాదన్నారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతిస్తే భారత న్యాయవ్యవస్థను అవమానించడమే అవుతుందని చెప్పారు. న్యాయవాదులపై దాడుల నివారణకు ఎలాంటి ప్రతిపాదనలు కొత్త ముసాయిదాలో లేవని అభి ప్రాయ పడ్డారు. న్యాయవాదుల (సవరణ) బిల్లు 2025ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కరపత్రాన్ని ఐలు నాయకులు ఎం.వి. ప్రసాదరావు, రమేష్ కుమార్ మక్కడ్, జె. శివరాం ప్రసాద్, కె.పుల్లయ్య, పి.కిషన్ రావు, పాయం రవివర్మ, బండారు అరుణ్, రావిలాల రామారావు, అరికాల రవి కుమార్, మెదరమెట్ల శ్రీనివాస రావు, యు.గౌతమ్ కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

## భద్రాచలం టు చర్ల ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం బుర్ర వేముల గంగోలు మధ్య ఉన్న ప్రధాన రహదారి దగ్గర సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం నుండి చర్ల వెంకటాపురం మండలాల వరకు ఉన్న ప్రధాన రహదారుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని భద్రాచలం నియోజవర్గ స్థానిక ఎమ్మెల్యేను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలో తూరుబాక గ్రామం లో ఉన్న ప్రధాన రహదారి దగ్గర ఉన్న వంతెన కూలిపోతున్న స్థానిక ఎమ్మెల్యే అదే విధంగా ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా... నెలలు గడుస్తున్న ప్రతి రెండు మూడు రోజులకు ఒక్కరు రోడ్డు యాక్సిడెంట్లో మరణిస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు భవిష్యత్తులో రహదారుల సమస్య పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు, ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాలలో ఈ రహధారులకు ఎన్ని నిధులు కేటాయించారో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి, మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ,మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీను బాబు, బొల్లి సత్యనారాయణ,కాక కృష్ణ ,సోడె రాంబాబు,పూనెం శోభారాణి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, వర్సా చిన్నారావు, తెల్లం ధర్మయ్యా, కల్లూరి దేవి, కొమరం చంటి, పాయం హరిబాబు, కనకారావు, పెనుబల్లి ప్రసాద్,ఉబ్బా చిన్నారావు, అహ్మద్ హుస్సేన్,కొర్స నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ఎంపీడీవోగా అంకుబాబు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 15 – ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి ఇంచార్జి ఎంపీడీవోగా అంకుబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో చలపతి ఖమ్మంకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూపరింటెండెంట్ అంకుబాబుకు ఇంచార్జి ఎంపీడీవోగా బాద్యతలు అప్పగించారు.

## ఎపి ప్రభుత్వ సలహాదారు నియమికం పట్ల హర్షం

**దమ్మపేట,ఏజెన్సీ,ఏప్రిల్ 13 ప్రభాతవార్త ;**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అటవి అభివృద్ధి కార్యకలాపాలకు సంబందించి సలహాదారుగా దమ్మపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐఎఫ్ఎస్ పి.మల్లిఖార్జునరావు ను నియమించటం పట్ల దమ్మపేట ఆర్యవైశ్య సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులు వరి కోత సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



కామేపల్లి లో యాసంగి వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు హార్వెస్టర్ మిషన్ సహాయంతో వరి కోతలు కోస్తున్నప్పుడు తీసుకోవాల్సి న తగిన జాగ్రత్తల పై మండల వ్యవసాయ అధికారి తారా దేవి క్షేత్రస్థాయిలో రైతులకు మంగళవారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలని,తాలు లేకుండా ఉంటుందని అన్నారు.కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ ఆన్ లో ఉండాలని,కోత మిషన్ ఆర్ పి యం 18 లేదా 19 లోపు ఉండాలని తెలిపారు.గేర్ స్పోట్ ఏ 2 నుంచి బి 1 లో పెట్టి కోత కొనసాగించాలని సూచించారు.ఆయా సూచన లు పాటించడం ద్వారా వరి పంటలో తాలు, మట్టి, గడ్డి రాకుండా చూసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు అజ్మీరా అర్జున, అజ్మీరా నవీన్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## వాహనాలు నడుపునప్పుడు తప్పక శిరస్త్రాణం ధరించాలి

**- ఏరియా జీఎం శాలెంరాజు**

**రుద్రంపూర్, ఏప్రిల్ 15 – ప్రభాతవార్త:**



ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నందున ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు వాహనాలపై ప్రయాణం చేస్తున్నప్పుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ప్రయాణించాలని అలాగే ఫోర్ వీలర్ వాహనాలలో ప్రయాణిస్తున్నప్పుడు (కారులో) సీట్ బెల్ట్ తప్పక ధరించాలని తద్వారా ప్రయాణిస్తున్నప్పుడు ఏవైనా విపత్తులు సంభవించినట్లయితే ప్రాణాపాయం జరగకుండా ఉంటుందని ఏరియా జీఎం శాలెంరాజు తెలిపారు. అలాగే ఉద్యోగస్తులు విధులకు హాజరవుతున్నప్పుడు మస్టర్ సమయం కంటే ముందుగా బయలుదేరాలని, ఇంటి వద్ద నుంచి ప్రారంభమైనప్పటి నుండి భద్రత అవసరమని మోటార్ వాహనాలపై వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్ నందు వస్తున్నప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. విధిగా హెల్మెట్ ని ధరించి ప్రయాణించాలని సూచించారు. అలాగే అతివేగంగా కూడా ప్రయాణం చేయవద్దని తెలియజేశారు.అలాగే ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన పనిని ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా చేయాలని తెలియజేశారు. అలాగే ప్రస్తుత కాలంలో ఎంతోమంది చెడు వ్యసనాలతో వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకొని అనారోగ్యాలతో చనిపోతున్నారని అలాగే ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు వ్యాయామము తప్పక చేస్తూ ఉండాలని ప్రతి ఒక్క కార్మికుడు ఇంటి నుండి ఏ విధంగా అయితే క్షేమంగా విధులకు హాజరవుతున్నారో అదేవిధంగా ఇంటికి వెళ్లాలని తెలియజేస్తూ ఉత్పత్తితోపాటు రక్షణ కూడా ప్రతి ఉద్యోగికి అవసరమని, గుర్తుంచుకోవాలని ప్రమాదాన్ని గుర్తించి దాని నివారణకి తగు జాగ్రత్త వహించాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## రాసూరి మృతికి ఐఎన్‌టీయూసీ నాయకుల సంతాపం

**రుద్రంపూర్, ఏప్రిల్ 15 – ప్రభాతవార్త:**



పీవీకే 5 ఉద్యోగి, కాంట్రాక్టుకార్మిక హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్రాధ్యక్షులు రాసూరి శంకర్ రోడ్ ప్రమాదానికి గురై మృతి చెందారు. కొత్తగూడెం హనుమాన్ బస్తిలోని ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఐ ఎన్ టీ యు సి నాయకులు నివాలులర్పించారు. శంకరన్న కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని చెలియజేయమైనది. ఐ ఎన్ టీ యు సి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు త్యాగరాజన్, కేజీఎం ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, ఏరియా చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్ కె గౌస్, సెంట్రల్ కమిటీ మెంబెర్ సకినాల సమ్మయ్య, చిలక రాజయ్యా, వై శంకర్,అడప క్రిష్ణ, మంద సంజీవ్,జక్కుల సతీష్ సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## రేషన్ షాపులను తనిఖీ చేసిన అధికారులు

మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందజేస్తున్న సన్న బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. మంగళవారం మధిర మునిసిపాలిటీలోని షాప్ నెం.07ను, తాహసిల్దార్ రాంబాబు డీ టిటిఎస్‌తో కలిసి తనిఖీ చేసారు. దుకాణంలో ఉన్నబియ్యం నాణ్యతను లబ్ధిదారులకు బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రతి రేషన్ షాప్ పరిధిలో ఉన్న లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ కోరారు.

## మధిర ప్రత్యేక అధికారిగా డిపిఓ ఆశాలత నియామకం

మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలను ప్రతిష్టంగా అమలు చేసేందుకు మధిర నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారిని ఆశాలత ని నియమిస్తూ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ ఉత్తర్వులు జారీ చేశారు.

## అంగరంగ వైభవంగా గురువమ్మ తల్లి సర్వయ్యల కళ్యాణం

కారేపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



కారేపల్లి మండలంలోని పేరుపల్లిలో గురువమ్మ తల్లి సర్వయ్యల కళ్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపచ్చని తోరణాలతో గురవమ్మ తల్లి దేవాలయం కళకళలాడగా, పూజారి తూములూరు వెంకట శాస్త్రి, శ్రీను ల ఆధ్వర్యంలో పూల పందిరి ,పచ్చని తోరణాలు, మంగళ వాయిద్యాలు ,వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా, కమనీయంగా, కన్నుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా వారు అమ్మ వారి కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. ఆలయ ధర్మకర్తలు పరస రాధా కిషన్ రావు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవంతో ఆలయ ప్రాంగణం భక్తుల తో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో రావూరి శ్రీనివాసరావు మల్లెల నాగేశ్వరరావు ఆలయ కమిటీ ఛైర్మన్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వైస్ ఛైర్మన్ కే లోతు యుగంధర్ బుడిగ సత్యనారాయణ బోళ్ల గురవయ్య పుట్టా నాగేశ్వరరావు బండారి ఉపేందర్ నల్ల మూతి కోటేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి మధ్యాహ్నం శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**- మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్**

అన్నపురెడ్డిపల్లి/ చండ్రుగొండ ప్రభాతవార్త :




ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రధానోపాధ్యాయుల కార్యచరణ ఉండాలని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. సముదాయ (కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలని పర్యావరణ క్లబ్బులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల వస్త్రాలను కమ్యూనిటీ కోఆర్డినేటర్ (మహిళా సమైక్య సంఘం) సిరి రాయల జ్యోతి ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి టైలర్లకు అందజేశారు . ఏకరూప దుస్తుల టీచింగ్ పై టైలర్లకు సీసీ అవగాహన కల్పించారు. అనంతరం రాజాపురం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారవత్ రమేష్ జన్మదినం సందర్భంగా ఎంఈఓ వేడుక నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల భాస్కర్, ప్రధానోపాధ్యాయులు నారాయణ, గంగాధర్, వసుంధర, శ్రీను, కృష్ణ, రామ్ కుమార్, స్వర్ణకుమారి, పుల్లయ్య, సీతారాం, నాగేశ్వరావు, నరేష్, ఎం ఐ ఎస్ వెంకటరమణ, సిఆర్పి నాగమణి తదితరులు ఉన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



మధిర మండలంలోని వంగవీడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని, సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చిరామయ్య, ఓబుల్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు




## అంబేద్కర్‌కు నివాళులర్పించిన పొనిశెట్టి

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:



పాల్వంచ లోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవానికి కమిటీ అధ్యక్షులు కాల్వ ప్రకాష్, పెద్దలు కాల్వ భాస్కర్, దాసరి నాగేశ్వరావు, ఆహ్వానం మేరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ గారి విగ్రహనికి పూల మల వేసి ఆ మహనీయుడికి బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అంబేద్కర్ గారి జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను ఒక పండగ లాగ చేస్తున్న ఈ కమిటీ వారికి బీజేపీ పార్టీ తరుపున ప్రేత్యేక కృతజ్ఞతలు తెలియచేసినారు. రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ గారు ఈ దేశ ప్రజలకోసం చేసిన మంచి పనులు ప్రజల హృదయాల్లో ఎప్పటికి నిలిచిపోతాయి అని అన్నారు ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ గారు అని అన్నారు. ఈ ప్రపంచమే మెచ్చిన గొప్ప జ్ఞాని అని కుల మతాలకు అతీతంగా ప్రజలందరు ఆరాధించే వ్యక్తి అంబేద్కర్ గారు అని అలాంటి మహనీయుడు చూపిన మంచి మార్గాల్లో ప్రజలందరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, అజ్మీరా రాము, భట్టు అశోక్, బియ్యాని విజయ్ ,శేఖర్, సంకినేని రుద్ర, కాకటి సీతారాములు, సత్యం, రమేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**- సొసైటీ ఛైర్మన్ చందర్ రావు**

చండ్రుగొండ ప్రభాతవార్త :



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని గానుగపాడు సహకార సంఘం సొసైటీ ఛైర్మన్ చెవుల చందర్రావు అన్నారు. మంగళవారం గానుగపాడు సహకార సంఘం సొసైటీ ద్వారా తుంగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని సొసైటీ ఛైర్మన్ చెవుల చందర్రావు, సొసైటీ డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తుందని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, పసుపులేటి వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈఓ లంక నరసింహారావు, రైతులు సత్తి నాగేశ్వరరావు, సొసైటీ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, రైతులు, పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకంతో పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు

**- డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎంసి చైర్మన్ బండారు నరసింహారావు**

**బోనకల్, ప్రభాతవార్త :**

సన్న బియ్యం పథకంతో పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు రావడం ప్రారంభమయ్యాయని డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. మండలంలోని రాయన్నపేట గ్రామంలో మంగళవారం సన్న బియ్యంతో భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న అని తెలిపారు. టిఆర్ఎస్ బిజెపిలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మరో 10 ఏళ్ల వరకు కాంగ్రెస్ అధికారానికి తిరుగులేదని స్పష్టం చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి అభినందనలు వెల్లువ పోటెత్తుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి మోదుగు



సుధీర్ బాబు, మధిర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమా, మధిర నియోజకవర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వట్టికుంట రామకృష్ణ, అనుమోలు వెంకటేష్, మాజీ సర్పంచులు భూక్య సైదా నాయక్, ములకారపు రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్, మాజీ ఎంపీటీసీలు పారా వెంకట మోహన్ రావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, జెట్టెం పుల్లయ్య, మధిర సీఐ డి.మధు, బోనకల్ తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి, ఆర్ఐ జే మైతిలి, జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రటరీ చిర్రా ఆదిలక్ష్మి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి**

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ఇటీవల అకాల వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న, వరి తదితర పంటలను బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పంట నష్టపోయి వారంరోజులు గడుస్తున్నా ఏ ఒక్క వ్యవసాయ అధికారి కనీసం నష్టంను నమోదు చేసేందుకు కూడా రాలేదని రైతులు శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన జిల్లా వ్యవసాయ అధికారితో ఫోన్లో మాట్లాడారు. వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన అమలుకాకపోవడం వలన రైతులను ఆదుకునే అవకాశం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి పంటల బీమా యోజన పథకాన్ని దేశమంతా అమలుచేస్తుంటే తెలంగాణలో నాడు కేసీఆర్ నేడు రేవంత్‌రెడ్డి ఇద్దరూ పంటల బీమా యోజన పథకాన్ని అమలుచేయకుండా రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. శాసన సభ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న



కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు కర్రుకాల్చి వాత పెట్టే రోజుల్లో దగ్గర్లోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, నాయకులు మందా సరస్వతీ, గరికపాటి పురుషోత్తం, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, కత్తి రవి, కొమ్మినేని కృష్ణారావు, జంగా నర్సిరెడ్డి, నాయిని ప్రసన్న, గరికపాటి రాణాప్రతాప్, కుంచం కృష్ణారావు, గుండా చంద్రశేఖర్, తాళ్లూరి సురేష్, అల్లిక శ్రీకాంత్, శివరాజు సుమంత్, మర్సకట్ల స్వర్ణాకర్, సుబ్రహ్మణ్యం, పాపట్ల రమేష్, పిల్లలమర్రి వెంకట్, శ్యామ్, కొండా గోపి, జంగా నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా మోడీ పాలన

**- పంటల బీమా లేక నష్టపోతున్న రైతులు**

**- గామ్ చలో బస్తీ చలోతో కేంద్ర సంక్షేమ పథకాలను ప్రచారం**

**- బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర, కొండపల్లి**

**మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

దేశంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా పాలన కొనసాగుతున్నదని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు తాండ్ర వినోద రావు లు పేర్కొన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మధిర మండలాల్లో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో పర్యటించారు. అకాల వర్షానికి వంటలు నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం మధిర నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశంలో మాట్లాడిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్ల కాలంలో కెసిఆర్ పాలనలో రైతాంగానికి కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా పథకాన్ని వర్తింప చేయకపోవడం వలన రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఇదే విధానాన్ని ఇదే విధానాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని



డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో మిర్చి బోర్డు, పామాయిల్ బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వీటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల అనేక రకాల అన్యాయం జరుగుతున్నదని వీటిపై క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన ప్రచారాన్ని నిర్వహించేందుకు బిజెపి రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా గామ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉన్నప్పుడు మాత్రమే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందుతాయని డబుల్ ఇంజన్ సర్కార్ తోనే ఇది సాధ్యమని తెలంగాణ ప్రజలు విశ్వసిస్తున్నారని వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ చౌదరి, జిల్లా బాధ్యులు చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.




# తెలంగాణలో రాబోయేది బీజేపీనే

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రాబోతుందని కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు జోస్యం చెప్పారు. గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో మండల అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, తాండ్ర వినోదరావుకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియపర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జమలాపురం వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవే ఎగ్జిట్ రోడ్డు మార్గాలు అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, నాయకులు మందా సరస్వతీ, గరికపాటి పురుషోత్తం, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, కత్తి రవి, కొమ్మినేని కృష్ణారావు, జంగా నర్సిరెడ్డి, నాయిని ప్రసన్న, గరికపాటి రాణాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# బెంచ్ ప్రెస్ క్రీడాకారుడు శంకర్రావును అభినందించిన ఎమ్మెల్యే డా.తెల్లం



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

ఖమ్మంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకుంది. ఈ టీంలో సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు అయిన డీ.వీ.శంకర్‌రావు మాస్టర్ 4 విభాగంలో 83 కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు డి.వి.శంకర్రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా. శివరామకృష్ణ ప్రసాద్, ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం...

**- 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి గని**

**- లాంఛనంగా ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

కొత్తగూడెం, ఏప్రిల్ 15 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్



జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు (ఏప్రిల్ 16వ తేదీ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

**– తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ...**

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని లిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.



**– నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు...**

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది. ఈ గనిలో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది.




ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి, బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు.
ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.

# వరంగల్ సభకు వేలాదిగా తరలి రావాలి

**-ఇల్లందు సమావేశంలో ఎంపీ వద్దిరాజు**

ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:




వరంగల్ లో ఈ నెల 27న, జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఇల్లందు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిరావాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్దనున్న అయితా కాంప్లెక్స్ లో మంగళవారం జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. వరంగల్ సభకు సుమారు 10 లక్షల మంది హాజరవుతారని, ఆ జనాన్ని చూసిన కాంగ్రెస్ పార్టీకి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయని అన్నారు. ఈ సభలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఏం మాట్లాడతారోనని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏడాదిన్నరకే ప్రజలు విసిగి, వేసారి పోయారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ వారి మాటలను నమ్మి కేసీఆర్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు.



కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేద్దామని చూస్తున్న వారి కలలు పగటి కలలేనన్నారు. నాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం చేయకపోతే ఇవాళ రాష్ట్రమే లేదన్నారు. ఒక ప్రాంతీయ పార్టీ పాతికేళ్లుగా క్రియాశీలకంగా ప్రజల కోసం అంకితమైన పని చేయడం చాలా అరుదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో టిడిపి తర్వాత అంతటి ఘనత బిఆర్ఎస్ కే దక్కిందన్నారు. అందుకే బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానాన్ని పండుగల నిర్వహిస్తున్నామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభకు హాజరయ్యే ముందు తమ తమ గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించుకొని బయలుదేరారని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్, మహబూబాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ ఆంగోతు బిందు, డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్కినేని సురేందర్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సంజీవ నాయక్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, బొమ్మెర వరప్రసాద్, తాతా గణేష్, లక్ష్మణ్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎస్. రంగనాథ్, జాఫర్, జెకె శ్రీను తదితరులు ఉన్నారు.



**–బొట్టు పెట్టి వరంగల్ సభకు ఆహ్వానం**

పట్టణంలోని ఏడో వార్డులో ఇంటింటికి వెళ్లి, బొట్టు పెట్టి వరంగల్ సభకు రావాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, నాయకులు కౌన్సిలర్లు వినూత్నంగా ఆహ్వానించారు.

# పోలీసులు విధినిర్వహణతో పాటు ఆరోగ్యంపట్ల కూడా శ్రద్ధ వహించాలి

**-ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్**

**-భద్రాచలం సబ్‌డివిజన్ పోలీసులకు ఉచిత నేత్రవైద్యపరీక్షశిబిరం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

పోలీసులు విధి నిర్వహణతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గుప్త






కన్వెన్షన్ హాల్‌లో భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల పోలీసు అధికారులకు సిబ్బందికి శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్యపరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ పాల్గొని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 120 మంది పోలీసులు, తమ కుటుంబసభ్యులు వైద్యపరీక్షలు చేసుకోగా, పలువురికి కంటి సమస్య ఉండడంతో మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా మరికొంతమందిని ఖమ్మంలోని తమ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాల్సిందిగా ఆసుపత్రి బృందం సూచించారు. కంటి వైద్యం అవసరమైన వారికి చికిత్స చేయించుకునేందుకు సహకరిస్తున్నానని ఏఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ, దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్, భద్రాచలం ఎస్సైలు జీ.స్వప్న, బీ.రామకృష్ణ, చర్ల ఎస్సై నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి

**-మధిరలో ముమ్మరంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వం నమోదు**

మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, శ్రీ రామోజు యోగేష్ ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. తొలి సభ్యత్వాన్ని సీనియర్ జర్నలిస్టులు యోగేష్, అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి చేతుల మీదగా



సీనియర్ జర్నలిస్టు పాగి బాలస్వామికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మధిర ప్రాంతంలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని ఇప్పటివరకు ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని, ఒక సంక్షేమ పథకాన్ని కూడా అర్హులైన జర్నలిస్టులకు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి సారథిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం తోపాటు ఇతర సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి వనజీవికి నివాళులు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లెందులోని అటవీశాఖ అర్బన్ పార్క్ లో పద్మశ్రీ వనజీవి రామయ్య మృతికి వాకర్స్ మొక్కలు నాటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకర్స్ సిహెచ్. సంతోష్ మాట్లాడుతూ ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. నాటే ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయని ప్రతి ఒక్కరు గుర్తించి తప్పనిసరిగా మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ చేపట్టాలి

**ఇంఛార్జ్ కలెక్టర్ శ్రీరాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి**

**వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి**

**రెవెన్యూ సదస్సులకు కార్యాచరణ చేపట్టాలి**

**అధికారులతో సమీక్ష చేసిన ఇంచార్జ్ కలెక్టర్**



**ఖమ్మం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ అమలుచేయాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతి లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టినట్లు, ఈ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలు లేదా యూనిట్ల ఏర్పాటుకు యువతకు సబ్సిడీతో 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 29091, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 14220, బీసీ కార్పొరేషన్ ద్వారా 41881, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 6658 దరఖాస్తులు, మొత్తంగా 91850 దరఖాస్తులు సోమవారం నాటికి అందినట్లు, అన్ని దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తిచేసినట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయమై అర్హులై, ప్లాట్లు ఉన్న ఎల్1 జాబితాను ఎంపిడివో సంతకంతో తీసుకొని, ఆమోదం కొరకు ఇందిరమ్మ కమిటీ ముందు ఉంచాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదం తర్వాత మండల ప్రత్యేక అధికారి ఆయా జాబితాను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం కొరకు సమర్పించాలన్నారు. ఇంచార్జ్ మంత్రుల ఆమోదం తప్పనిసరి అని తెలిపారు. వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటికి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. నియోజకవర్గాల వారిగా కావాల్సిన పనుల విషయమై నివేదిక సమర్పించాలన్నారు. ఇంట్రా, గ్రిడ్ లకు 1 లేదా 2 బఫర్ లు పెట్టాలన్నారు. క్రొత్తగా కాలనీలు, హాబీటేషన్ లు ఏర్పడ్డ చోట పైప్ లైన్ పొడిగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనరుల మరమ్మత్తులు, ప్రత్యామ్నాయ వనరులు, వనరులు లేనిచోట మున్నగు వాటికి ఖర్చు విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అత్యవసర త్రాగునీటి అవసరాల నిమిత్తం కలెక్టర్ వద్ద నిధుల మంజూరికి పనుల గుర్తింపు వెంటనే చేపట్టాలన్నారు. భూ భారతి అమలుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. భూ భారతి అమలు విషయమై పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. మండల హెడ్ క్వార్టర్స్ లో భూ భారతి చట్ట అమలుపై అవగాహన కార్యక్రమం చేపడతామన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ఏర్పాటుకు షెడ్యూల్ రూపొందించాలన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల విజయవంతానికి తహసీల్దార్, ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో లబ్ధిదారుల సమీకరణ, అవగాహన కల్పనకు పటిష్టమైన ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఒ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎంపిడిఒ లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## 17న మహిళలకు జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**డిగ్రీ అర్హత గల మహిళలు మాత్రమే జాబ్ మేళాకు హాజరు కావాలి**

**ఖమ్మం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 17న గురువారం ఉదయం 10.00 గంటలకు ఖమ్మం గాంధీ చౌక్ లోని కోటక్ మహీంద్రా బ్యాంకు పైన ఉన్న రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3045 సంవత్సరాల వయస్సు కలిగి, డిగ్రీ పాసైన మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, ఎంపికైన వారు ఖమ్మం జిల్లాలో పనిచేయవలసి ఉంటుందని అన్నారు. మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో మహిళలు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చారిత్రక ఘట్టం

**రైతుల పాలిట వరం భూభారతి**

**ప్రజలు మెచ్చే పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కి మంత్రి మండలికి ధన్యవాదాలు**

**అభివృద్ధి సంబరాలలో పువ్వాళ దుర్గాప్రసాద్**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

దశాబ్దాలుగా ఎస్సీ మాదిగ ఉపకులాలు పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ మంగళవారం అమలు చేస్తూ జీవో విడుదల చేయడం ఒక చారిత్రిక ఘట్టమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ , ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతులకు బాగా ఉపయోగపడే విధంగా భూభారతి నూతన చట్టాన్ని మంగళవారమే అమలు చేస్తూ జీవో విడుదల చేయడం పట్ల ప్రజలంతా రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నారని వారు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుతో పాటు ఉద్యోగాల భర్తీకి సంబంధించి విప్లవాత్మక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుందని వారు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సమీపంలో బాణాసంచా పేల్చి , స్వీట్లు పంచుకొని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,జిల్లా కు చెందిన మంత్రులు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండలికి కాంగ్రెస్ జిల్లా కమిటీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు ఏఐసీసీ కో ఆర్డినేటర్ చోటా బాబా, టీపీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ,అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా , ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్బాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ ,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వనాల వెతుకులాట..



నీ రెక్కలు ముక్కలుగా మొక్కల మైతిమి మేముకోటి గొంతుకలు ఒక్కటి చేసి దిక్కులు పిక్కటిల్ల పిలిచితిమి నిన్ను ఉలుకు లేదు పలుకు లేదు.

అంతులేని ఈ ఆకాశంలో ఏ మూల దాక్కున్నావు..!

అంధకారం ఆకాశం భీకర శబ్దాలతో నేలకు విసిరే మెరుపుతోనైనా నీ జాడ పంపించు. నెత్తిన పసిపిల్లల మోసి భూతల్లి ఒడి చేర్చి , మురిసి పోయావు. నీ ప్రేమతో మొక్కల మై , ఆకుపచ్చ వనాలమై, వసంతాల ఊయల ఊగాము. మా ప్రాణదాతవు మమ్ము విడిచి ఏ లోకాలకు వెళ్లావు ..! నీవు లేని మేము జీవమున్న శవాలము.

నాడు సీతమ్మ జాడ చెప్పిన ఓ గరుడ దేవా...మా వనజీవి రామయ్య జాడ చెప్పలేవా..? ఎన్ని యుగాలు ఎదురు చూడాలి..!

వసంతమా ఒట్టి చేతులతో రాకు..మా వనజీవి జాడతో రా...



రచన
మొహిద్దిన్...
సెల్.
9441087659

# జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మంగళవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా దేశ స్వతంత్రం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను సర్మించుకుంటూ గ్రామ గ్రామాన, మండల ఇన్చార్జ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రేగ కళ్యాణి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మండలంలోని కర్లపల్లి, లక్ష్మీ మ్రపురం, బాలాజీనగర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి, వారు చేసిన త్యాగాల వలనే మనకు స్వాతంత్రం సిద్ధించింది అని, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం అవతరించిందని, వారి విధానాలతో దేశాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భముగా బైరెడ్డి భగవాన్ రెడ్డి, రేగ కళ్యాణి మాట్లాడుతూ, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత మాత నుదుటిన తిలకం దిద్దిన పోరాట



వీరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని, కాంగ్రెస్ పార్టీ కేవలం దేశానికి స్వాతంత్రం కోసమే కాంగ్రెస్ పార్టీ సమూహం ఏర్పడిందని అన్నారు. అలాగే బాపు గాంధీజీ భారత దేశానికి స్వాతంత్రం కోసం అహింస అనే ఆయుధాన్ని ఎంచుకొని పోరాటం చేసి స్వాతంత్రం వచ్చేదాకా పోరాటం చేశాడని, అలాగే స్వాతంత్రం వచ్చాక భారతదేశానికి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపి, అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ కి రాజ్యంగా బాధ్యతలు ఇచ్చి అతి పెద్ద రాజ్యంగాన్ని నిర్మించే స్వేచ్ఛను కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 1950 జనవరి 26 నుండి భారత దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని అన్నారు. అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ భారతదేశం రాజ్యాంగం యొక్క హక్కు అని అన్నారు. అలాగే తల్లి సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్ష వలన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అని, అప్పటినుండి దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులకోబిలోకి వెళ్ళిందని, రాష్ట్రంలో ఉద్యాగ అవకాశాలు లేక, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ సమస్య పరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 58000 ఉద్యగాలు ఇచ్చి యువతకు భవిష్యత్తు కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టే ప్రతి పథకం పేదల అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల యువతకు బ్యాంకులతో కలిసి సబ్సిడీ రుణాలు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం అని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అత్యున్నత పథకాలతో పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినం అని అన్నారు. అలాగే ఇటీవల వచ్చిన అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం అని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికీ అండగా సీతక్క ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, పులిగుజ్జు వెంకన్న, కనతల నాగేందర్,పాటుగా గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్

## మండల కేంద్రంలో మాజీ మంత్రి అజ్మీర చందులాల్ వర్ధంతి వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల కేంద్రంలో మంగళవారం మాజీ మంత్రి అజ్మీర చందులాల్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చందులాల్ అభిమానుల, కార్యకర్తలు మధ్యలో వారికి నివాళులు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ, ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత చందులాల్ అన్నారు.ఆర్డీవో ఆఫీసును మొదలుకొని పేదవాని గుడిసె వరకు అభివృద్ధి విషయంలో కుల మత వర్గ భేదాలు లేకుండా ప్రతి ఇంటికి తన గుర్తుండేలాగున ఎమ్మెల్యేగా మంత్రిగా వారు పని చేశారని, ఎంపీగా ట్రైకార్ చైర్మన్ గా సేవలందించారని, వారి కొనియాడారు .2018 ఎలక్షన్లో ప్రజల తీర్పును శిరసా వహించి ప్రజలకు సేవ చేయడం లక్ష్యంగా ముందుండి రామప్ప ప్రాంతంలో గోదావరి జలాలు నింపి రైతులను పక్షాన పని చేశారు.ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు. 2018 లో ఓటమి చెందినప్పటికీ ములుగు జిల్లాను సాధించడంలో ఒప్పించడంలో ప్రజల కోరికను మనోభావాలను అధిష్టానానికి తెలిపి, మరి ప్రజల కోరిక నెరవేర్చడంలో ముందుండి నడిపించిచారు.



టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నేతలు ముందుకు సాగి ప్రజల మధ్యలో ఉండు ఉంటూ ప్రజల శ్రేయస్సు కొరకు అధికారపక్షం పైన మనము ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో అజ్మీర సురేష్, ఉట్ల మోహన్, రష్మి,హనుమం పాడియా,మల్లేష్,తాటికొండ శ్రీనివాస్, చుక్క గట్టయ్య,గాంధర్ల సాంబయ్య, బత్తుల రాణి, కంపాటి కృష్ణారావు,బండి రాజశేఖర్, తిరుపతి, కృష్ణారెడ్డి, మాను నాయక్,బాలాజీ,కొండే రమేష్, ఇంద్రారెడ్డి, ప్రకాశ్ రెడ్డి, రవి,దరిపెల్లి లక్ష్మయ్య,గట్టు ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వర్షం నుంచి తేరుకోని కాటాపురం

### చాలా ఎకరాల్లోనేల వాలిన వరి పంట,రాలినవడ్లు అధికారుల తు ,తు మంత్రంగా చూసి వెల్లడం, లబో,దిబోమని ఆందోళనలో రైతన్నలు



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రీల్ 15)** రెండురోజులుగా మండలంలో కురుస్తున్న ఆకాలవర్షానికి కాటాపురం ,తోపాటు పరిదిలోని గ్రామాలలో వరిపంటనేలవాలిందని రైతులు లబో,దిబోమని అంటున్నారు. రాళ్లవర్షం కురువడంతో చేతికొచ్చి వరివేలవాలింది. వరిదాన్యం పోలంలో కింద రాలింది. వర్షంనీల్లలో తడిసిముద్దయినాయని అన్నారు. కాటాపురంలో బెస్తగుంపులో సాజీత్ ఖాన్, రామెల్లచిన్నలాలయ్య, గుండెబోయిన రవి, గౌడకాలనీలో రంగుసదయ్య, పెరకవాడలో మేడిశెట్టి సాంబయ్య, బొడ్రాయి గుంపులో మేడిశెట్టిపుల్లయ్య, క్రాస్ రోడ్ లో తోటశోభన్, ఎస్సీకాలనీలో పుల్లూరిసమ్మాలు, పాబస్టాండులో మహిపతిశీను, మేడిశెట్టి ఆనందం, పల్నాటి రాంమ్మూర్తి, పల్నాటి మల్లయ్య, ఈవిదంగా పంట పోయింది, దాన్యంకూడ పొలంలో రాలిందని ఆవేదన వ్యాక్తంచేశారు. వడగండ్లవాన కడగండ్లను మిగిల్చించందన్నారు. ఆదివారం కురిసిన ఆకాలవర్షం కొంపముంచిందని కన్నీటిపర్యంతం అయ్యారు. వడగండ్లవాన కురిసింది. రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.ఒక్కొక్కరు రబీసాగులో రెండు ,మూడు, నాలుగు, అయిదు ఎకరాలు సన్నదాన్యం సాగుచేశామని తెలిపారు. ఎకరానికి అయిదు వేలనుంచి ఇరువైవేల దాక పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. పంటనేలపాలై కోతకోయక పోతె సాగుచేసిన దానిలో సగానికి పైగా దాన్యం పాడైపోయిందన్నారు. వర్షం కురిసి 24 గంటలు దాటింది. పంటనష్టాన్ని పరశీలించుటకు అదికారులు పచ్చి తు తు మంత్రంగా చూసివేల్లారని, వారికిన్ని నిదర్సనంగా ఉందంటున్నారు. తహాశీల్దార్ ,ఎంపిడి ఓ ,ఏ ఓ గాని ఇంతవరకు గ్రామాలకు రాలేదని ఆరోపిస్తున్నారు.




## అగ్ని ప్రమాదాలపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 15 ః



మణుగూరు పట్టణంలోని సురక్షా బస్టాండ్ వద్ద మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదలాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిరు. అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విష్ణు, గోవర్ధన్, బి. వీరస్వామిరెడ్డి, ప్రవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏఈవో లక్ష్మణరావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 15 ః



మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో కొమరం లక్ష్మణరావు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఆరబోసిన ధాన్యం తేమశాతన్ని పరిశీలించి ఆకాల వర్షం. రైతుల జాగ్రత్తలపై అవగామన కల్పించారు. శుభ్రం చేసిన ధాన్యంను కేంద్రానికి తరలించాలన్నారు. ధాన్యం తడవకుండా టార్పలిన్ పట్టాలు సిద్దంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఓబీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్15 ః



మణుగూరు ఏరియా సింగరేణి ఓబీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (బీఆర్ఎస్ పార్టీ) నూతన కమిటీని ఆ యూనియన్ గౌరవ అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జి. మధుబాబు, సెక్రటరీగా ఎం అశోక్‌కుమార్,వైస్ ప్రెసిడెంట్‌గా బాల నాగరాజు, ట్రెజరర్‌గా ఏర్రోజు రాముతో పాటు మిరి కొంత మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు,తురక రామకోటి, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మే 14న మిస్ వరల్డ్ టీం రాక

**రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.**
**సమన్వయంతో విజయవంతం చేయాలి.**
**ములుగుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేట లోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయ వంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాది కారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ జేఏసీ చైర్మన్ గా పోలురాజు జేఏసీ కన్వీనర్ గా ఎం. సంపత్ రావు



**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ స్టీరింగ్ కమిటీ సమావేశం ఈరోజు ములుగు జిల్లాలోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలు రాజు . అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 206 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల మరియు పెన్షనర్ల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు మరియు రాష్ట్రస్థాయి జేఏసీ సూచనల మేరకు ఈరోజు ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ములుగు జిల్లా నూతన జేఏసీ చైర్మన్ గా పోలురాజు గారిని మరియు కన్వీనర్ గా శ్రీ ఎం. సంపత్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కో కన్వీనర్ గా వేమ్ యాకూబ్ రెడ్డి, డిప్యూటీ కన్వీనర్లుగా కే. జీవన్ కుమార్ ఏ.రవికాంత్, ఏం చైతన్య, కో చైర్మన్లుగా జీ. సమ్మారావు, ఎస్ సతీష్ కుమార్, జి రమేష్. పి నాగరాజు, ఎండి సర్వర్ అహ్మద్, జి ఆదిరెడ్డి, కే లక్ష్మయ్య, సారయ్య, బి యశ్వంత్, వైస్ చైర్మన్లుగా శ్రవణ్, సురేందర్, సిహెచ్ శ్రీనివాస్, ఆర్ రామకృష్ణ, ఫైనాన్స్ సెక్రటరీగా ఏ కుమారస్వామి, పబ్లిసిటీ సెక్రటరీగా రఫీక్, సెక్రటరీలుగా, పి రవి వి రాజేందర్, ఎండి మక్బూల్ పాషా, డాక్టర్ అనిల్ కుమార్, కె.రవీందర్, హట్కర్ సమ్మయ్య, శ్రీరంగం, ఏ మధుసూదన్, ఆర్ నరేందర్, ఎం రవి, కే వాసుదేవా రెడ్డి, పి రామన్న, ఎం అనిల్ కుమార్, జి శ్రీనివాస్, పి. ఉప్ప స్వామి, పి బిక్షపతి, టి దిలీప్ కుమార్, ఎండి రబ్బానీ భాష మొదలవారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జేఏసీ చైర్మన్ పోలురాజు మాట్లాడుతూ ఉద్యోగులకు హక్కుగా రావలసిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే ప్రభుత్వం మంజూరు చేసే విధంగా జేఏసీ పక్షాన పోరాడుతానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 13 న్నర లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న 206 సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు, ఉద్యోగులకు కావలసినటువంటి యాభైశాతం ఫిట్మెంట్ తో పాటు 57 సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా జేఏసీ భాగస్వామ్య సంఘాలు సిద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జేఏసీ భాగస్వామ్య పక్షాలు అందరూ జేఏసీ ఐక్యత కొరకు పనిచేయాలని ప్రతిజ్ఞ చేసి నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు

# నిర్లక్ష్యపు నిడలో మేడారం క్యూలైన్ల పనులు,,!!

**పనులను పరిశీలించిన పంచా యతీరాజ్ అధికారులు.**
**పనులను ప్రారంభించకుండా ఇదిగో, అదిగో అని కాలయాపన**
**నిధులు మంజూరిచేసిన నిర్లక్షమేనా?**

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 15)** క్యూలైన్ల పనులను నిర్లక్షం చేస్తున్నారు. పనులు పర్మినెంటుగా చేసెందుకు ప్రభుత్వం రూ 3. 8 కోట్లను దేవాదాయ శాఖద్వార మంజూరిచేసింది. ఈనిదులుమంజూరై రెండునెలలు కావస్తుంది. కాని సంబందిత కాంట్రాక్టర్ మాత్రం పనులు చేపట్టుటకు వెనకంజ వేస్తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. క్యూలైన్ల పైన గతంలొ తడికేలు వేసేది. కాని శాశ్వతంగా ఏర్పాటుచేసె పనులైనందున తడికెలకు బదులుగా రేకులను వేయాలని సూచించారు. రెండునెలల కింద కలెక్టర్ పరిశీలించి నప్పుడు కంట్రాక్టర్, పి ఆర్ శాఖ అదికారులు, దేవాదాయ అధికారులు సైతం ఉన్నారు. వారంలోగా పనులు తొందరగా ప్రారంభించమని కలెక్టర్ ఆదేశించారు. కాని కాంట్రాక్టర్ మాత్రం ఇదిగొ,అదిగొ అని కాలయాపన చేస్తున్నారు . రూ 3.,8 కోట్లు మంజూరిచేసి ఆరునెలలు అవుతుందని అంటున్నారు. వర్షాలు ప్రారంభం అయితెమాత్రం పనులు ముందుకు సాగవని అంటున్నారు. పనులుచేపట్టడంలొ కాంట్రాక్టర్ తిరకాసు పెట్టడంలొ అంతర్యం ఏమిటో తెలియడం లేదని అధికారులు అంటున్నారు .మేడారంలొ శాశ్వతంగా చేపట్టెపనులు ఈవిదంగా ప్రారంభంలోనే చేస్తెచేసెపనులు ఇంకేవిధంగా ఉంటుందో అంటున్నారు. మేడారంలోని క్యూలైన్లకు మోక్షంకలిగింది. క్యూలైన్లను పర్మినెంట్ గా నిర్మించుటకు ప్రభుత్వం నిదులను మంజూరిచేసింది. క్యూలైన్లకు పైన తడికెలు ఏర్పాటుచేసిది. ప్రతిరెండెండ్లకొక సారిజరిగే మహజాతర, అనంతరం నిర్వహించే మినిమేడారంకు వస్తున్నలక్షలాది మందిభక్తులు ఈ క్యూలైన్లలో ద్వారగద్దెలను సందర్శిస్తారు. భక్తలుకు నీడకోసం గతంలొ మేదరితడికెలను కట్టించేది. ప్రతీసారి లక్షలాది రూపాయలను ఖర్చుచేస్తూ, ఈతడికెలను ఏర్పాటుచేయించేది. ఈపనులె ఎండోమెంట్ శాఖ ద్వార ఈతడికెలను కట్టించేది. తాత్కాలిక పనులతొ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పూజారుల కోరికమేరకు శాశ్వతంగా పనులు ఉండాలని రేకులను కట్టించాలని నిచ్చయించారు. ఈక్రమంలొ ఇనుపరేఖులను కట్టించుటకు పంచాయితీరాజ్ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ సలహమేరకు ప్రభుత్వం రూ 3, 8 కోట్లను మంజూరిచేసిందని దేవాదాయ శాఖ ఈ ఓ రాజేందర్ తెలిపారు. పనులుచేపట్టెందుకు ఈశాఖ అధికారులు, దేవాదాయ అధికారులు, పూజారు లు క్యూలైన్లను సందర్శించి పరిశీలించినట్లు పి ఆర్ ,, డీ ఈఢర్మేందర్ తెలిపారు. పనులు ఇప్పటికే ఆలస్యం అయిందన్నారు. నేడు మంగళవారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, ఇప్పుడు కూడపనులు ఆలస్యం అయితె ఇంతేసంగతులుగా నిలిచిపోనున్నాయి.శాశ్వతంగా నిర్మిస్తె ఇబ్బందులు ఉండవని కలెక్టర్ దివాకర్ టి ఎస్ సూచనలతొ ఇంజనీరింగ్ చీఫ్ ఆలోచన ప్రకారంగా పనులు చేస్తున్నారని తెలిపారు. వర్షాకాలం రాకముందే పనులు పూర్తిచేయలనేది అందరి ఆలోచన గా ఉందన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత


**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**



కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల వారసుడికి మంగళవారం ఏరియా జియం ఛీసం. కృష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని, అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందన్నారు. పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగోభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని ఉన్నత స్థనాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సింగరేణిలో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులు, కుటుంబాన్ని పోషించాలన్నారు. రామగుండం1 ఏరియా భూగర్భ గనిలో పనిచేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయిస్వరూప్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, నాయకుడు యాదగిరి, గుర్తింపు సంఘ నాయకుడు యన్. లచ్చిరాం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 2025 జిల్లా అర్చక సంఘం నూతన అధ్యక్షులుగా పురాణం కిరణ్ కుమార్ శర్మ ఎన్నిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్చక ఆత్మీయ సంఘం 2025 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా పురాణం కిరణ్ కుమార్ శర్మ ఎన్నిక అవ్వడం, వారి చేత ప్రమాణం చేయించడానికి రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ, ఉపాధ్యక్షులు భార్గవాచార్యులు ప్రమాణ స్వీకారం చేయించి జిల్లా కార్యవర్గ సభ్యుల చేత కూడా నియమాక పత్రాలను అందజేసి అనంతరం జిల్లా ధూప దీప నైవేద్య నూతన పంచాంగ ఆవిష్కరణ, దేవాలయ అర్చక గుర్తింపు కార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రసాద శాస్త్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు సుమన్ శర్మ, సంతోష్ కుమార్ శర్మ, సురేష్ శర్మ, దుమ్ముగూడెం, చర్ల మండలాలు నుంచి ప్రచార కార్యదర్శిగా రాఘవ శర్మ పాల్గొన్నారు.

## పేట హైస్కూల్‌లో ముందస్తు బడిబాట

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేట హైస్కూల్‌లో మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే విద్యాసంవత్సరం విద్యార్థుల చేరడానికి గాను హెచ్ఎం పరుచూరి హరిత ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను సందర్శించి విద్యార్థులను కలిసి కరపత్రాలను అందించి విస్తృత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలను విద్యార్థులకు వివరించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా కరపత్రాలు ముద్రించి ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రణాళికలు చేపడుతున్నట్లు హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్, నర్సింహారావు, కటా శ్రీను, లక్ష్మయ్య, నారంవారిగూడెం హెచ ఎం చంద్రశేఖర్, ఆసిక్ అలాం తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణ చేపట్టి బోనస్‌లు చెల్లించాలి

దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

తునికాకు సేకరణ చర్యలు చేపట్టి పెండింగ్‌లో ఉన్న బోనస్‌లు చెల్లించాలని, 50 ఆకుల తునికాకు కట్టకు రూ.5ఇవ్వాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్



చేశారు. ఈమేరకు మంగళవారం మాస్‌లైన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి మాట్లాడుతూ జిల్లాలో అటవీ ప్రాంతాల అంతటా తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ బోనస్‌లు చెల్లించాలని, తునికాకు కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో మంచినీరు వైద్య సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో జరిగే ఇతర పనులకు గతం మీద 25అదనంగా రేట్లు పెంచి ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుగుణంగా గోదాములు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ నాయకులు తోడం దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, పండారి వీరబాబు, కాక వెంకటేస్, తెల్లం నాగేష్, తాటి సత్యం, చాప ముత్యాలరావు, కాంతారావు, సత్యం, జగదీష్, నాగేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళమడలో పోషణ పక్షం కార్యక్రమం

దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



దమ్మపేట ప్రాజెక్ట్ పరిధిలోని మల్కారం సెక్టార్ తాళ్ళమడలో మంగళవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం పరిధిలోని చిన్నారులకు అతిథుల ఆధ్వర్యంలో సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిడిపిఒ హేమ సత్య మాట్లాడుతూ పోషణపై మొదటి 1000రోజుల ప్రాముఖ్యత, రెండు సంవత్సరాల వరకూ పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ప్రాముఖ్యత, రక్తహీనత ఏ విధంగా నియంత్రించుకోవాలి, ఎస్ఎఎం, ఎంఎఎం పిల్లల ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సహాయం

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేశారు. మండలంలోని పాలగుంపు గ్రామంలో ప్రమాదవశాత్తు నాలుగు ఇల్లు పూర్తిగా కాలిపోగా విషయం తెలుసుకున్న మేముసైతం ఫౌండేషన్ వారు దాతల సహకారంతో నిత్యావసర సరుకులు, దుస్తులు, బియ్యం, కొంత ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ చైర్మన్, తంబల్ల రవి, ఎస్‌కె జాన్‌బీ, దుర్గ, రాజా, లక్ష్మణ, ఈశ్వర్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### సరుకులు, సామగ్రి అందజేత

ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి నాలుగు గృహాలు పాలగుంపులో దగ్ధం కావడం అదే సమయంలో గ్రామ పెద్దలు లేకపోవడంతో అగ్నిమాపక కేంద్రాలకు తెలపడానికి సమయం లేక గృహాల్లో గల వస్తువులన్నీ కాలిపోయాయి. ఇంట్లో వస్తువులన్నీ కోల్పోయిన వారికి బాల్యం నుండి అదే పరిస్థితులు చూస్తూ అదే ప్రాంతంలో ఎదిగిన చిప్పల బాబురెడ్డి వారియొక్క ఆవేదనను గుర్తించి వారికి అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఎవరెవరు ఏమి కోల్పోయారో వాటన్నింటిని అందజేశారు. సొంత ఇంటిని కోల్పోయిన వారికి పునర్నిర్మాణం కల్పిస్తామని వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.




## సిఐటియు జిల్లా తరగతుల జయప్రదం చేయాలి



దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో రెండు రోజుల పాటు జరిగే సిఐటియు జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. ఈ మేరకు మంగళవారం దమ్మపేటలో 25,26 తేదీల్లో తలపెట్టిన జిల్లా తరగతుల విజయవంతం కోసం కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ కార్మిక ఉద్యోగుల హక్కుల కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో మారుతున్న రాజకీయ ఆర్థిక పరిస్థితులపై అవగాహన కల్పించారు.

## రజతోత్సవ బహిరంగ సభ జయప్రదం చేయాలి

**- నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర**



దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణుల తరలిరావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంపి వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని పార్కెలగండిలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల అనంతరం వరంగల్ సభలో కేసిఆర్ ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అనే నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టాక ఎన్నో బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలు కెసిఆర్ శ్రీకారం చుట్టారని దేశం చూపు తెలంగాణ వైపు చూసేలా చేశారని అన్నారు. భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్‌కు భవిష్యత్ లేదని దేశవ్యాప్తంగా గత కొన్నేళ్ళుగా కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతూ వస్తుందని పేర్కొన్నారు. ఈ తరుణంలో కెసిఆర్ దూరదృష్టి, కెసిఆర్ చతురతను తెలంగాణ ప్రజలు మిస్ అవుతున్నారని నేడు ఆ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు అవేమి అమలు చేయకుండా మోసం చేసిందని ప్రజలు వీటిని గమనిస్తున్నారని అన్నారు. అసలు ప్రజల గురించి ఆలోచించే పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, నిధులన్నీ ఆగిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ మాటల గారడీతో పబ్బం గడుపుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో బహిరంగ సభకు భారీగా తరలి రావాలని రజతోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ శాఖ చైర్మన్ దిండిగాల రాజేందర్, తూతా నాగమణి, రావు జోగేశ్వరరావు, మాజీ ఎంపిపిలు, జెడ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధనాన్ని రద్దుచేయాలి

**- అంబేద్కర్‌కు అదే ఘనమైన నివాళి**

**- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ**

దమ్మపేట ఏజెన్సీ,ఏప్రిల్ 15 ప్రభాతవార్త ;

నూతన జాతీయ విద్యావిధనాన్ని రద్దు చేయటమే అంబేద్కర్‌కు ఘనమైన నివాళని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ.రవి అన్నారు.దమ్మపేట టిఎస్ యుటియఫ్ అధ్వర్యంలో సత్తుపల్లి యుటిఎఫ్ప్రాంతీయకార్యాలయంలో ఆర్.రమేష్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చావ.రవి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగాన్ని బలోపేతంచేయాలని,నూతన జాతీయ విద్యావిధనం తీవ్ర నష్టదాయకమని దాన్ని రద్దు చేసే వరకు అవిశ్రాంతంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.నాణ్యమైన విద్యను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించటానికి కృషి చేయాలన్నారు.ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ,కాషాయీకరణ,కేంద్రీకరణ విధానాలను తీవ్రంగా నిరసించారు.రాజ్యాంగ మౌలిక అంశాలైన ఫెడరలిజం,లౌకికవాదం,పార్లమెంటరీ ప్రజాస్వామ్యం,న్యాయశాఖ స్వతంత్రతను కాపాడుకోవాలని అప్పుడే దేశ సమైక్యత,సమగ్రత కొనసాగుతుందని తెలిపారు.భారత రాజ్యంగం,లౌకిక చరిత్రను వక్రీకరించి మతపరమైన భావజాలంతో సిలబస్‌ను,పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నారని,రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన భాధ్యత పౌరులందరిపైన ఉందని రాజ్యాంగమే సర్వోన్నతమైనదని,రాజ్యాంగ మౌలిక,లౌకిక స్వభావాన్ని సంరక్షించుకోవటంతోపాటుగా రాజ్యాంగా లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్లడమే అంబేద్కర్‌కు అర్పించే నిజమైన నివాళన్నారు.అనంతరం గత నెలలో మృతి చెందిన హసావత్ కిరణ్మయి ఎస్జిటి పిఎస్ నాగుపల్లి టిఎస్ యుటిఎఫ్ సంక్షేమనిధిద్వారా 6 లక్షల చెక్కును ఆమె భర్త రాంబాబుకు అందించారు.కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర బాధ్యులు జి.వి.నాగమల్లేశ్వరావు,ఎన్.కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి బుర్రి రాజు,ఎమ్ఈఒ కె.లక్ష్మి,కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చార్టు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**- రైతులకు భరోసా చార్డు సంస్థ అధ్యక్షులు సామల బాబు**

**కామేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**




చార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించడం జరుగుతుందని చార్డు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సామల బాబు మంగళవారం తెలిపారు.కామేపల్లి రైతు వేదికలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించడం జరుగుతుందన్నా రు. నిరుద్యోగ యువతీ యువకులు, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.రైతు రక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపుని చ్చారు. జనని ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పన, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడమే ఆ సంస్థ లక్ష్యం అన్నారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధర అందిద్దాం... రైతుల ముఖాల్లో ఆనందం చూద్దామన్నారు. పూర్తి వివరాలకు 9440145153, 996639300, 9676248523 ని సంప్రదించాలని ఆయన కోరారు.

## మొక్కజొన్నల కొనుగోలు ఎప్పుడు...!

**- కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి...!**

**- ప్రారంభం చేయకపోవడంతో నష్టపోతున్న రైతులు...!**

**- రైతు సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న రాసులు వద్ద నిరసన**

**వైరారూరల్,ఏప్రిల్15,ప్రభాతవార్త:**



మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో మొక్కజొన్న రాసులు వదనద రైతులు నిరసన వ్యక్తం చేశారు. గత 20 రోజులు క్రితం ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తామని ప్రకటించారు. కాని ఆచరణలో మాత్రం లేదు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వలన ప్రైవేటు వ్యాపారులు ఇదే అదునుగా చూసుకొని రైతు దగ్గర నుంచి అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఏప్రిల్ ప్రారంభం కంటే ముందు క్వింటాళ్ళకు రూ.2500లు ధర నేడు రూ.2వేలు కంటే తక్కువ పడిపోయి రైతులు నష్టపోతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తామని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పత్రికా లప్రకటన చేసి కూడా ఆలస్యం కావడం వలన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు మొక్కజొన్న రాసులు పోసి ఎదురుచూస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలు కురిసి రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని, లేనిపక్షంలో రైతులను కదిలించి ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు వెంపటి రాజా కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, శ్రీరామనేని ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా సంచులివ్వండి

**- మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం తూచి బస్తాలు ఇవ్వమన్నా సొసైటీ అధికారులు ఇవ్వడం లేదని, కొందరి ఇళ్ళల్లో వేల బస్తాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా సండ్ర స్థానిక ఏఓ ఎండి. తాజుద్దీన్‌తో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం బస్తాలు ఇవ్వాలని కోరారు. దాదాపు గ్రామానికి లక్ష ఖాళీ సంచులు అవసరం ఉండగా పట్టుమని 10 వేలు కూడా రాలేదని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల నాగయ్య, కోడూరి వీరకృష్ణ, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

## కారుకొండ బోస్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న మదన్‌లాల్

**వైరా,ఏప్రిల్15,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో కారుకొండ బోసు నివాసానికి వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మదన్‌లాల్ వెళ్లారు. ఈ సందర్భంగా వారి ఇంట్లో జరిగిన తేనేటి విందులో మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మండల పరిధిలోని తెలగారం గ్రామానికి చెందిన మారుతి అంజలి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన చెక్కును ఎమ్మెల్సీ తాతా మధు మంగళవారం పంపిణీ చేశారు. అంజలి భర్త రామయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్సీకు ఆర్జి పెట్టుకోగా ఆయన రూ. 38 వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దిరిశాల దాసూరావు, మువ్వా మురళీధరరావు, కేతినేని చలపతి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి పుల్లయ్య...!

**వైరారూరల్,ఏప్రిల్15,ప్రభాతవార్త:**



వైరాలో ఆదివారం రాత్రి వీచిన భారీ గాలులకు, వర్షానికి వరి, మిర్చి, మొక్కజొన్న, మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వైరా మండలంలోని పూసలపాడు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య, వైరా వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్‌తో కలిసి నేలవాలిన, నేలరాలిన వరి పొలాలను పరిశీలించారు. గొల్లపూడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేశారు. మండలంలో 500 ఎకరాల్లో వరి రైతులు నష్టపోయారని నిర్ధారించినట్లు తెలిపారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

**- నిబంధనలకు అనుగుణంగానే నష్టపరిహారం: రైల్వే అధికారులు**

**కారేపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



రెండవ రైల్వే లైన్ కోసం భూములు పోయిన బాధితులకు నష్టపరిహారం అందజేస్తామని ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం చేకూర్స్తామని రైల్వే అధికారులు హామీ ఇచ్చారు. డోర్నకల్ టు కొత్తగూడెం రైల్వే రెండో లైన్ పరిశీలించి రైతులకి ఇండ్లు కోల్పోయిన వారికి కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం నష్టపరిహారం తెలియజేయడం కోసం మంగళవారం గ్రామసభ నిర్వహించారు. రైల్వే లైన్ ఏర్పాటు కోసం రైల్వే శాఖ సేకరించనున్న భూములకు సంబంధించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభలో భూములు పోయిన రైతులకి ఇల్లు కోల్పోయిన వారికి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి మండల రెవెన్యూ అధికారులు బిజెపిరైల్వే బోర్డు నెంబర్ జిల్లా ఆఫీసర్ రాజేశ్వర్ సింగరేణి మండల తహసీల్దార్ సంపత్ కుమార్ ఆర్ ఐ నరసింహారావు రైల్వే ఏఈ శ్రీకాంత్ రెడ్డి రైల్వే బోర్డు నెంబర్ తురక నారాయణ రైతు నాయకులు తోగరు శ్రీను ముక్క వెంకటేశ్వర్లు ముళ్ళ యాకాంబరం గుండెబోయిన కోటేశ్వరరావు కుమ్మరి రాజు ఎస్కె అమీర్ పాషా ఆగోళ్ల హరి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో కూలిన షెడ్డు నిర్మాణంపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి

**తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



కుర్నవల్లి సొసైటీ పరిధిలోని నాబార్డు నిధులతో నిర్మించిన ధాన్యం మిల్లుకు సంబంధించిన షెడ్డు కూలిపోయిన సంఘటనపై సమగ్ర విచారణ చేయాలని సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి షేక్ లాల్‌మియా డిమాండ్ చేశారు. మంగళవారం కూలిపోయిన మిల్లు షెడ్డును పరిశీలించిన అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ నిర్మాణ విషయంలో నాణ్యత లేకపోవడం వల్లే షెడ్డు నేల పాలైందని, షెడ్డులోనే మిల్లు నిర్మాణం పూర్తయి ఉన్నట్లైతే భారీ ప్రాణ నష్టం జరిగేదని, ఈ షెడ్డు కూలిపోవడానికి కారకులు ఎవరో డిసిసిబి అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. 2020వ సంవత్సరంలో శంకుస్థాపన చేసిన పాలకవర్గం ఏడాది క్రితమే షెడ్డు నిర్మాణం పూర్తి చేసి చేతులెత్తేయగా గాలి ధుమారానికే రైస్ మిల్లుకు సంబంధించిన షెడ్డు నేలపాలు కావడంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మూడు నాలుగు పార్టీలు మారిన వ్యక్తి కాదు.. పొంగులేటి

**- బిఆర్అంబేద్కర్ ఆశయ సాధకుడు సుధాకర్ రెడ్డి...**

**- సత్తుపల్లి భాజపా ఎస్సీ ఎస్టీ మోర్చా...**



*సత్తుపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

నీతి నిజాయితీతో దేశ ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది యువతకు రాజకీయ నాయకులుగా తీర్చి దిద్దిన బిజెపి జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి పై అణుషిత వ్యాఖ్యలు చేయటంపై బిజెపి అనుబంధ ఎస్సీ ఎస్టీ యువ మోర్చా మంగళవారం తీవ్రస్థాయిలో ఖండించారు. రాష్ట్ర దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా, ఈనెల 13న భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తడి కారణంగా జారి పడిన ఘటనపై వచ్చిన విమర్శలు, అంబేద్కర్ పట్ల గౌరవం లేని భావనను ప్రతిబింబిస్తున్నాయని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నేతలు జొన్నగడ్డల నరేష్, పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాల పట్ల చిన్నతనంనుంచి ఆకర్షితుడై, నేటికీ అదే మార్గంలో నడుస్తున్న,మచ్చలేని వ్యక్తి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అని, కిష్టారం సైలో బంకర్ వద్ద ఉన్న ఎస్సీ కాలనీవాసుల సమస్యలను జాతీయ స్థాయిలో పోరాడుతూ, వారికోసం నిబద్ధతతో కృషి చేస్తున్నారని, కానీ వారి జీవితాలను సైలోబంకర్ దుమ్ము దూలకి వదిలేసి అనారోగ్యం పాలు చేసిన వార విమర్శించేదని, అంబేద్కర్ పై పోటీకి దిగిన పార్టీ కాంగ్రెస్, ఆయన ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తూ రాజ్యాంగాన్ని అనేకసార్లు మార్చిందని విమర్శించారు. అంబేద్కర్ స్మృతి వనాలను నిర్మించి గౌరవం చూపిన భాజపాను విమర్శించడమంటే, అంబేద్కర్ పై అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం అనేక పర్యాయాలు రాజ్యాంగాన్ని మార్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎస్సీ ఎస్టీ మైనారిటీ, బీసీ నాయకులు అన్నారు. డాకర్ట అంబేద్కర్ పైనుండి చూడబట్టే మూడు రాష్ట్రాలకే పరిమితమైందని రానున్న రోజుల్లో 0 అవడం ఖాయమని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాంబాబు, అచంట నాగస్వామి, మంద శివ శేషగిరి, జిల్లా మైనార్టీ ముఖ్య నాయకులు షేక్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించండి..

*సత్తుపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగారం సర్కిల్ రామ గోవిందాపురం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడ్ పక్షం కార్యక్రమంలో భాగంగా సర్కిల్ సూపర్వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గంగాజలం మాట్లాడుతూ తల్లులకు పోషకాహారం మరియు గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం ఆరోగ్య పరీక్షలు డెలివరీ అనంతరం తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు అందించవలసిన ఆహారం గురించి ఇద్దరు గర్భిణీ స్త్రీలకు సీమంతాలు ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం తోపాటు పంచాయతీ సెక్రెటరీ షీలా అంగన్వాడీ టీచర్స్ కృష్ణకుమారి సౌభాగ్యం మరియు ఆశ తల్లులు పాల్గొన్నారు. సత్తుపల్లి సెక్టార్ అయ్యగారు పేట ఎనిమిది కేంద్రంలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో మంగళవారం పోషణ్ పక్వాడ్ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం ఆరోగ్య జాగ్రత్తల గురించి సూపర్వైజర్ సుజాత వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఆదిలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ వారికోత్సవ సభకు తరలిరండి

**-నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానె రామకృష్ణ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవ సభ సన్నాహక సమావేశానికి దుమ్ముగూడెం నుంచి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానె రామకృష్ణ పిలుపు నిచ్చారు. మంగళవారం దుమ్ముగూడెం మండల ముఖ్య నాయకులతో ఆ పార్టీ కో.కన్వీనర్ ఎండీ జానిపాషా నివాసం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల కన్వినర్ కన్వీనర్ కణితి రాముడు, ఎం.డీ. జానిపాషా, పీఏసీఎస్ డైరెక్టర్‌లు బొల్లి వెంకట్రావు.కాల్వ పూర్ణయ్య, మాజీ ఎంపీపీ, పార్టీ సీనియర్ నాయకులు రేసు లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు, పార్టీ లీగల్ అడ్వాయిజర్ కొత్త మల్లేష్, పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, నోముల రామిరెడ్డి, వాగే కిట్టు, సోయం కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాల్‌పోస్టర్‌లు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం, పెద్దనల్లబెల్లి, ములకలపాడు, తదితర ప్రాంతాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్రం వాల్‌పోస్టర్‌లు దర్శనమిచ్చాయి. అడవుల్లో మందు పాతరలు, ప్రెషర్ బాంబులు పెట్టి ఆదివాసీలను అడవుల్లో తిరగకుండా, జీవనోపాధి లేకుండా చేస్తున్నారని, ఇటీవల వెంకటాపురం, వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో విడుదలైన లేఖలో కర్రెగుట్టలపై బాంబులు పెట్టామని అటువైపు వేటకు గాని తునికి ఆకు సేకరణకు గాని ఇతర అటవీ ఉత్పత్తుల కోసం ఎవరు వెళ్లకూడదంటూ ఆదివాసి ప్రజలకు మావోయిస్టులు హుకుం జారీ చేయడానికి వ్యతిరేకంగా అడవులపై ఆధారపడి బ్రతికే ఆదివాసి ప్రజలను అడవుల్లోకి రావద్దనడం జల్ జంగల్ జమీన్ నినాదానికి పూర్తి విరుద్ధమని మని, తదితర అంశాలు ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొని ఉంది.




# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దంపతులు

*సత్తుపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నీ హైదరాబాదులోని ఆయన నివాసంలో మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రస్థాయిలో హైదరాబాదులోని నోవాటల్ లో మంగళవారం జరిగిన సీఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు సీఎం రేవంత్ రెడ్డి స్వగృహానికి వెళ్లి సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కావలసిన నిధులు విడుదల చేయాలని వారు కోరడం జరిగింది. అలాగే మండలంలోని కిష్టారం గ్రామంలో అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ ప్రజలు సైలో బంకర్ వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించి వారికి న్యాయం చేయాలని, అలాగే డిఎంఎఫ్టి నిధులు గురించి సీఎంకు వివరించటం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల చెప్పిన సమస్యలను సీఎం సావధానంగా విని త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే దంపతులకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# పుల్లయ్య బంజర్ ఐకెపి సెంటర్లో ముమ్మరంగా కాటాలు



*కల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:*

కల్లూరు మండలం, పుల్లయ్య బంజర ఐకెపి సెంటర్ మంగళవారం సాయంత్రం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజా చౌదరి ఆధ్వర్యంలో , ముమ్మరంగా కాటాలు ఏసి ధాన్యం లారీల ను మిల్లర్స్ కు పంపించచారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ అకాల వర్షం వలన పడిసిన ప్రతి గింజ ఎమ్మెల్యే ద్వారా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తహశీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ అకాల వర్షం వలన తడిసిన ధాన్యమును, ఒకటి రెండు రోజుల ఆరబెట్టి ఎఫ్ ఎ శాతమును ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రేపటినుండి కాటా మరియు లారీలు ఈ సెంటర్ కు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులుపెద్ద బోయిన నరసింహారావు, కిష్టం శెట్టి కొండలు, మాడిశెట్టి శ్రీనివాసరావు, జక్కు కృష్ణయ్య,బోబోలు కృష్ణయ్య, బంక వెంకట్, బందెల రాధాకృష్ణ మూర్తి, రాచబంటి రాధాకృష్ణ, భాగం ప్రభాకర్ చౌదరి, ఆలకుంట నరసింహారావు, దామాల్ రాజు, పాప బత్తిని నగేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం ఆన్ లైన్ పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలి

**- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**

**కూసుమంచి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న ప్రతిఒక్కరు సంబంధిత పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ఎంతమంది దరఖాస్తు చేసుకుంటే వారంతా అన్ని పత్రాలను కార్యాలయంలో వెంటనే అందజేయాలని సూచించారు. అలా అందజేయని వారిని అర్హత ఉన్నా అనర్హులుగా పరిగణించాల్సి వస్తుందని తెలిపారు. మీసేవ, ఇంటర్ నెట్ సెంటర్ల నిర్వాహకులు కూడా తమ బాధ్యతగా అప్లైచేసుకున్న ప్రతి ఒక్కరికీ సంబంధిత పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని తెలియజేయాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయం చేరిన వారి వివరాలు మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని, ఇంకా దరఖాస్తులు అందజేయని వారు ఈ రోజు సాయంత్రం వరకు కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో తెలిపారు.



# భూభారతి చట్టం అమలు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**-సిఎం రవేంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటంలకు పాలాభిషేకం**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్తః** రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం భూభారతి చట్టంను అమలు చేస్తూ నేలకొండపల్లి మండలంను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం పట్ల మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నేలకొండపల్లి గ్రామం నందు భారీ ర్యాలీ నిర్వహించారు. స్దానిక మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి పిఎస్సార్ సెంటర్ వరకు వారు నినాధాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. అనంతరం స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటంలకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములుతో పాటు పలువురు కాంగ్రేస్ నాయకులు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఏఎంసి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రైతుల భూసంభందిత సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. సుధీర్ఘకాలంగా నెలకొన్న భూవివాద సమస్యలు భూభారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన చెప్పారు. భూభారతి చట్టం అమలు కోసం నేలకొండపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర రెవెన్యూ,



గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మైసా శంకర్, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, రావెళ్ళ కృష్ణారావు, కడియాల నరేష్, కనమర్లపూడి రమేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, మీసా నాగేశ్వరరావు, అయినతబోయిన శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, చిట్టెంశెట్టి వెంకటేష్, గోపి ఉపేందర్ , గుడిబోయిన వెంకటేశ్వర్లు, చెరుకు రంగయ్య, ఆరెకట్ల గురవయ్య, గుడిమళ్ళ మధు, చిట్టూరి అచ్యుతరామయ్య, అనంతు కాశయ్య, గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలపు భూసమస్యలకు మోక్షం 'భూ భారతి' చట్టం

**-ధరణి స్దానంలో 'భూ భారతి' అమలు**

**-ప్రయోగాత్మక పైలెట్ ప్రాజెక్ట్‌గా 'నేలకొండపల్లి మండలం' ఎంపిక**

**-నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న 'భూ భారతి' చట్టం ప్రయోగాత్మకంగా అమలు చేసేందు గాను నేలకొండపల్లి మండలంను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసింది. ఈ భూ భారతి చట్టంను ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన నాలుగు మండలాలలో ఖమ్మం జిల్లా లోని నేలకొండపల్లి మండలం ఒకటి కావడం విశేషం, రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్దానంలో నూతన రెవెన్యూ చట్టం 'భూ భారతి' అమలు చేసేందుకు సిద్దమైంది. ఈ నూతన రెవెన్యూ భూ భారతి చట్టంతో భూసమస్యలకు మోక్షం లభించనున్నది. మొన్నటి వరకు ధరణిలో ఎలాంటి భూసమస్యలున్నా ధరఖాస్తు చేసుకుంటే అది కలక్టర్ లాగిన్‌కు వచ్చేది. దీంతో చాలా జాప్యం జరగగా, ఏళ్ళ తరబడి రైతులు అనేక ఇబ్బందుల పడ్డారు. ప్రస్తుతం తీసుకొస్తున్న భూ భారతి చట్టం ద్వారా తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలక్టర్, కలక్టర్ స్దాయిలో మొత్తంగా జిల్లాలోనే భూసమస్యలుకు పరిష్కారం లభించనున్నది. అందుకు తొలుతగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారం కోసం 'భూ భారతి' చట్టంను పైలెట్ ప్రాజెక్ట్‌గా నేలకొండపల్లి మండలంను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఎంచుకుంది. దీని వలన దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలు పరిష్కరంకు నోచుకుంటాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేలకొండపల్లి మండలంలో 23 రెవెన్యూ గ్రామాలు ఉండగా 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో ఇప్పటి వరకు అపరిష్కృతంగా ఉన్న భూసమస్యల పరిష్కారం కోసం గతంలో స్దానిక మండల రెవెన్యూ అధికారులు నిర్వహించిన గ్రామసభల ద్వారా దాదాపు 1250 మంది రైతులు వివిధ సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్‌ల సమస్య పరిష్కారం కోసం 59 మంది, ససేషన్ కోసం 10మంది, ఎక్స్టకరక్షన్ కోసం 221 మంది మొత్తం కలిపి 290 మంది ధరఖాస్తులు చేసుకుని ఉన్నారు. ఇవికాక సాదా బైనామాలకు



సంభందించి 888 మంది ధరఖాస్తులు చేసుకోగా, సర్వేల కోసం 72 మంది ధరఖాస్తులు చేసుకుని ఉన్నట్లు గత గ్రామ సభల ద్వారా అందిన సమాచారంను బట్టి తెలుస్తోంది. కొన్ని గ్రామాలలో దేవాలయాల భూముల సమస్యలు కూడా ఉన్నాయి. మరి కొన్ని భూసమస్యలు పార్ట్ (బీ)లో ఉన్నట్లు తెల్సింది. అయితే, ప్రస్తుత భూ భారతి చట్టం అమలుతో మండల స్దాయి రెవెన్యూ అధికారులు త్వరలో జరుపనన్ను గ్రామసభల ద్వారా మరింత పూర్తిగా భూసమస్యల సమాచారం వెలుగు చూసే అవకాశం ఉంది.

**-ప్రభుత్వం నుంచి పూర్తి స్దాయి గైడ్‌లైన్స్ రావలసి ఉంది**

**-మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడి**



భూ భారతి చట్టంకు సంభందించి ప్రభుత్వం నుంచి పూర్తి స్దాయి గైడ్‌లైన్స్ రావలసి ఉందని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి

వెంకటేశ్వర్లు మంగళవారం స్దానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. పూర్తి స్దాయి గైడ్‌లైన్స్ వచ్చిన తర్వాత మండలం లోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలు, రైతుల ద్వారా ధరఖాస్తులు స్వీకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన చెప్పారు.




# కంప్యూటర్ శిక్షణతో ఉపాధి అవకాశాలు పొందండి

**-నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడి**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్తః** నిరుద్యోగ యువతి, యువకులు కంప్యూటర్ శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకోవాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవన్) నందు నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఛైర్మన్ ఏటుకూరి రామారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. కంప్యూటర్ కోర్సు రెండవ బ్యాచ్ శిక్షణ కేంద్రాన్ని ఎస్సై పి.సంతోష్ ప్రారంభించారు. ఈ సమావేశంలో కంప్యూటర్ శిక్షణ పొందిన యువతి, యువకులకు ఎస్సై పి.సంతోష్ సర్టిఫికెట్‌లను అందచేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ సమాజంలో యువతి, యువకులు భావి పౌరులుగా సన్మార్గంలో నడవడానికి కంప్యూటర్ విద్య ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. కమ్యునిస్టు పార్టీ కార్యాలయంలో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎన్నారై ఫౌండేషన్ ప్రతినిధి బయ్యన బాబూరావు, సత్యసాయి సేవా ట్రస్ట్ ప్రతినిధులు గెల్లా వెంకటరమణగుప్తా, వంగవీటి కృష్ణారావు, శ్రీనివాసరావు, నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కొంగర నారాయణరావు, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, గుత్తా లక్ష్మీనరసయ్య, బెల్లం లక్ష్మీ, దండా సూర్యనారాయణ, మందడపు శ్రీనివాసరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, సామాల మల్లిఖార్జునరావు, తాటికొండ వినయ్‌కుమార్, దివ్యాంగుల జేఏసి ఛైర్మన్ పివి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కూసుమంచి, ఏప్రిల్ 15 ( ప్రభాతవార్త ) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 76 మంది లబ్ధిదారులకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వెళ్ళి వైద్య సేవలు పొందిన అనంతరం ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ గా ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలను ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలో వేలాది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొండపర్తి సురేష్, కాంగ్రెస్ నాయకులు జూకూరి గోపాల్ రావు, పెంద్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, బానోతు రవి, బీష్మాచారి, మల్సూరు, చందర్, రాంరెడ్డి, బానోతు రాములు నాయక్, శేఖర్ రెడ్డి, ముద్రబోయిన సత్యనారాయణ, ఐతగాని నాగేశ్వరరావు, ఐతగాని రాంగోపాల్, వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే పిల్లలకు బాసటగా భవిత కేంద్రాలు

### భవిత కేంద్రాల ఆధునికీకరణ పై అధికారుల సమీక్షలో ఇంచార్జ్ కలెక్టర్

ఖమ్మం ఏప్రిల్ 15, ప్రభాత వార్త:

మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే బాలలకు భవిత కేంద్రాలు బాసటగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల ఆధునికీకరణ పై ఇంచార్జ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు ఉన్నట్లు, ఇందులో ప్రత్యేక అవసరాల పిల్లలు విద్యతో పాటు, వారిని సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాలను, మోడల్ అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దినట్లుగా, మోడల్ భవిత కేంద్రాలుగా చేయాలన్నారు. మోడల్ భవిత కేంద్రాల్లో ఏమేం అవసరాలు ఉన్నాయో, నిష్ణాతులైన బృందం, కాంపౌండ్ వాల్, టాయిలెట్లు, బెంచీలు, ఉపకరణాలు, వీల్ చైర్ లు తదితర అన్ని రకాలుగా సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రాల్లో పిల్లలు ఎక్కువగా నమోదై, అవసరాలు ఉన్న దానిని పూర్తిస్థాయిలో ఆధునికీకరణ కు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఒకవేళ భవనం శిథిలావస్థలో ఉంటే, క్రొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ప్రతిపాదనలు సిద్ధం చేసి శనివారం లోగా సమర్పించాలన్నారు. అవసరమున్న చోట



రవాణాకు బస్ సౌకర్యం గురించి ప్రణాళిక చేయాలన్నారు. భవిత కేంద్రాల్లో ఉపకరణాలు, వసతుల కల్పనకు ఏర్పాటుచేసిన 3 మెన్ కమిటీ భవిత కేంద్రాల క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి, కేంద్రంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి, ఏలాంటి డిజైన్, కావాల్సిన వసతులు, ఉపకరణాల గురించి కార్యాచరణ చేయాలన్నారు. మే నెలలో చేపట్టే బడి బాట కార్యక్రమంలో ఐఈఆర్పీ లు ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే చేపట్టి, వారు ఏ పాఠశాల ఎక్కడ విద్య నభ్యసించుచున్నది, ఒకవేళ ఇంట్లోనే ఉంటే దగ్గర్లోని భవిత కేంద్రానికి మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేపట్టి, ఈ ప్రక్రియ ఖచ్చితత్వం తో చేయాలన్నారు. సర్వేలో వైకల్యంతో బాధపడే వారిని గుర్తించి, వారిని భవిత కేంద్రాలకు రప్పిస్తూ, వైద్య సేవలతో మెరుగయ్యేలా తీర్చిదిద్ది, సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్య అందించాలన్నారు. ఫిజియోథెరపి, యోగా, వ్యాయామాలు చేయించుటకు చర్యలు తీసుకోవాలని, అభ్యాసనా సామర్థం పెంపొందెలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. జనాభాలో 1.4 శాతం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటారని, ఈ దిశగా సర్వే ప్రాపర్ గా చేపట్టాలన్నారు. మండలాల వారిగా పదో తరగతి పూర్తయినవారి జాబితా తీసుకొని, వారు ప్రభుత్వ కళాశాలల్లో నమోదు అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వీటితోపాటు ప్రభుత్వ కెజిబివి, రెసిడెన్షియల్ కళాశాలలు ఉన్నట్లు, వీటిలో 100 శాతం నమోదులు జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, విద్యాశాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, 3 మెన్ కమిటీ సభ్యులైన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి సరఫరాపై అంతరాయం లేకుండా చూడాలి

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఎండాకాలం నేపథ్యంలో పట్టణంలో తగిన నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలనీ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. పట్టణానికి తాగునీటి సరఫరా నిరవధికంగా కొనసాగేందుకు అవసరమైన ముందస్తు చర్యలు, జలాశయాల నీటి మట్టం, పంపింగ్ స్టేషన్ల పనితీరు, లీకేజీల నివారణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. అధికారులకు కమిషనర్ పలు సూచనలు చేశారు. నీటి వృథా నివారణ, నిబంధనల మేరకు రేషన్ చేసిన సరఫరా, అత్యవసర సమయంలో ట్యాంకర్ల ద్వారా నీటి పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్లు 90 రోజులకు సరిపడా గ్రిడ్ నిలవలు ఉన్నాయిప్రత్యామ్నాయ ఏర్పాట్లు: అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవడం కోసం 548 హ్యాండ్ బోర్స్76 పవర్ బోర్స్14 ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో 21 వాటర్ ట్యాంక్ కిగాను ఆరుగురు లైన్మెన్ వారి పైన



పర్యవేక్షి ం చడానికి ఏఈలు ను ఉంచి వా టర్ సప్లై అన్ని డివిజన్లో అందేలా కార్యాచరణ చేపట్టి నీటి పంపిణీ చేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సప్లై :35 ఎం ఎల్ డి పాలేరు ఎంబి గ్రేట్ సప్లై: 34 ఎం ఎల్ డి మొత్తం సప్లై :69 ఎంఎల్డడి అన్నారు. ప్రజల్లో నీటి వినియోగంపై అవగాహన నిర్వహించాలని సూచించారు.

## నర్సింగ్‌ను వృత్తిలా కాకుండా సేవలా బాధ్యతతో నిర్వహించాలి

### జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్

భద్రాచలం, ప్రభాతవార్త :

నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డా ఎల్. భాస్కర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో థ్యాంక్స్ గివింగ్ అండ్ ఫేర్వెల్ కా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని పేర్కొన్నారు. క్యాంపస్ సెలక్షన్‌లకు 45 మంది విద్యార్థులు ఎంపికవ్వడం హర్షణీయమన్నారు. అనంతరం మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. ఎస్. ఎల్. కాంతారావు మాట్లాడుతూ...



బిఎస్సీ (నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి, 45 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని, అదేవిధంగా భాస్కర్ మెడికల్ హాస్పిటల్ హైదరాబాద్‌లో 23 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ .. మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. ఎస్. ఎల్. కాంతారావు, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, భాస్కర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. బి. సుబ్బరాజు, ఎస్ఎన్వి రామారావు, డా. యం. వి. కోటిరెడ్డి, డా. పుల్లయ్య, డా. చైతన్య డిప్యూటీ డిఎంహెచ్వి, డా. సంతోష్, డా. పి. రాజశేఖర్, టి. సిద్దులు, సీతారామిరెడ్డి, గోళ్ళ భూపతిరావు, చావా లక్ష్మినారాయణ, వై. సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, వి. కామేశ్వరరావు, రాజు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేది కాంగ్రెస్ పార్టీనే

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు చిన్ని



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీయే అని ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలం పెనగడప ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్న మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని, అంబేద్కర్ జయంతి సందర్భంగా దీన్ని అమలు చేసేందుకు ముందుకొచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగున ఉన్న పేదలకు కూడా అందాలనే ఉద్దేశంతోనే వర్గీకరణకు ఆమోదం చేసిందని అన్నారు. తెలంగాణలోనే మొట్టమొదటిగా ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్తులో ముందుకు కొనసాగించాలన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవహేళన చేసిందని అన్నారు. బీజేపీ కూడా పార్లమెంట్‌లో అవమేళన చేస్తుందని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. భవిష్యత్తులో కూడా మీ సపోర్టు ఇలానే ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు.

## సింగరేణిలో దొంగతనాలు జరగకుండా గట్టి నిఘా: జి.ఎం



కొత్తగూడెం, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:

సింగరేణి జీఎం సెక్యూరిటీ చందా లక్ష్మీనారాయణ అన్నీ ఏరియాల సెక్యూరిటీ అధికారులతో యస్ పిసి పరిపాలన పరమైన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. దొంగతనాల నివారణ, ఎండాకాలంలో సెక్యూరిటీ సిబ్బందికి కావలసిన సదుపాయాలు, ఏరియాలలో స్క్రాప్ తీసివేత, మ్యాన్ పవర్, కోల్ట్ ట్రాన్స్పోర్ట్ ట్రక్స్ మూమెంట్, ఖాళీ స్థలాలు ఎస్టేట్ వారి అనుబంధంతో గుర్తించి వాటిని సివిల్ డిపార్ట్మెంట్ సహాయంతో ఫెన్సింగ్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయించి, లా అండ్ ఆర్డరు సమస్యలు ఎదురైతే పోలీసు వారి సహాయముతో పరిష్కరించుకొని కంపెనీ కాలుస్తాలను సెక్యూరిటీ సహాయంతో కాపాడుకోవాలని తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎస్వో టూ జియం. (సెక్యూరిటీ) వేణుమాధవ్, కార్పోరేట్ ఏరియా సెక్యూరిటీ అధికారి, అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

## వర్గీకరణను అమలు చేసిన సీఎంకు కృతజ్ఞతలు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, యస్. సి. వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు కృతజ్ఞతలు తెలిపారు. యస్. సిలలోని 59 కులాలకు సామాజిక న్యాయం కల్పించి గ్రూప్ 11 , గ్రూప్ 29 , గ్రూప్ 35 రిజర్వేషన్ కల్పించిన యస్. సి. వర్గీకరణ మంత్రివర్యుల కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి. జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి వెంకటరమణ, మాదిగ జే.ఏ.సి. విద్యార్థి జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్, కుంపటి నాగరాజు, జే. దిలీప్ పాలుగోన్నారు.